# విశ్వప్రేమ ఉత్సవం - హమీర్‌పూర్‌లో

**2009 నవంబర్ 17,18,19 తేదీలలో**

అవతార్ మెహెర్‌బాబా హమీర్‌పూర్ నందు ఇచ్చిన ప్రధమ పావన దర్శన జ్ఞాపకాల విశ్వప్రేమ ఉత్సవం మెహెర్‌పురి - హమీర్‌పూర్‌లో 2009 నవంబర్ 17,18,19 తేదీలలో ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు ఒక ఆహ్వానం తెలిపారు. కాగా, అవతార్ ధామ్- ఇంగోటా, (20 నవంబర్ 2009), మెహెర్‌వాన్‌ధామ్- మౌదహా (21 నవంబర్ 2009), మెహెర్ ఆస్థానా - (మహేవా) (22, 23 నవంబర్ 2009), మెహెర్‌ధామ్ - నౌరంగా (25,26 నవంబర్ 2009)లలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

---

# నిజామాబాద్ సెంటర్ 37వ వార్షికోత్సవం

**2009 డిశెంబరు 5,6 తేదీలలో...**

నిజామాబాద్ సెంటర్ 37వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా డిశెంబరు 5,6 తేదీలలో ప్రేమిక సహవాస్ ఏర్పాటుచేసినట్లు శ్రీ ఏ. జనార్ధనరావు ( 9908785774) ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.బాబా సెంటర్లనుండి పాల్గొనువారు ఎందరు స్త్రీలు,పురుషులు హాజరవుతున్నారో విడివిడిగా రాసి 31.10.2009లోగా తగిన ఏర్పాట్లు చేపట్టడానికై ఆ వివరాలు పంపవల్సిందిగా కోరారు.

డిశంబరు 4 సాయంత్రం నుండి డిశంబరు 6. రాత్రి 8 గంటలదాకా భోజన వసతి సౌకర్యాలు ఉచితంగా ఏర్పాటుచేశామని స్థానిక బాబా సెంటర్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు నిజామాబాద్ బాబా సెంటర్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ - 503 001. ఫోన్. 99087 85774 సంప్రదించగలరు.

---

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి : 8 సంచిక: 06 హైదరాబాద్ 2009 అక్టోబరు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# బందర్‌లో భారీ బాబా సహవాస్

**2009 అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీలలో**

అవతార్ మెహెర్‌బాబా మచిలీపట్నం సెంటర్‌లో 2009 అక్టోబర్ 31,ఉ. 8.40 నుండి నవంబర్ 1 తేదీ సా. 5.30 నిముషాలదాకా రెండ్రోజుల బాబా సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలలో మెహెరాబాద్ నుండి మెహెర్‌నాథ్ కల్చూరీ, శ్రీ జాల్ భాయ్, శ్రీమతి డాలీ దస్తూర్, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ శ్రీధర్ కేల్కర్, శ్రీ బి. రామక్రిష్ణయ్య, తదితరులు హాజరవుతున్నారు.

శ్రీనిబాబా, చెన్నై బృందం, మల్లిక్ బృందం, గోపీ బృందం, హైదరాబాద్, పలు బాబా సెంటర్లవారి భజన కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు సెంటర్ అధ్యక్షులు శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి, శ్రీ గుడివాడ రామచంద్రరావు,, ట్రెజరర్, శ్రీ తాడేపల్లి మెహెర్‌బాబా ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలు నృత్యరూపకాలు, నాటికలు, చలనచిత్ర ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక సంచికను మెహెర్‌నాథ్ కల్చూరీ అవిష్కరిస్తున్నారు. శ్రీమతి వేణా కుమారి, శ్రీమతి ప్రసన్న కుమారి, శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీమతి మాధవీలత, శ్రీ తోట నాగేశ్వరరావు, శ్రీ ఎన్.వి.వి.సత్యనారాయణ, శ్రీ తిరుపతి శర్మ, శ్రీ ఏ.వి. రాఘవులు తదితరుల ప్రసంగాలు వున్నాయి. అక్టోబరు 31, శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రా సెంటరు కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేసినట్లు, పెద్దఎత్తున ఏర్పాటుచేసిన ఈ రెండ్రోజుల సహవాస్‌లో బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు - 08672 -230220,222419, 223077, 92472-45848 సంప్రదించగలరు.

# మెహెర్ హెల్త్ సెంటర్

మెహెరాబాద్‌లోని మెహెర్ హెల్త్ సెంటర్‌లో ఇప్పటికే జనరల్ వైద్య సౌకర్యాలతో పాటు ప్రత్యేక **కంటి, దంత వైద్య సౌకర్యాలు** ఏర్పాటుచేయడమైంది. ఇవి రెండూ కూడా మన బాబా ప్రేమికులిచ్చిన ఆర్థిక సహాయంతో చేపట్టినవే. కాగా, ప్రతినెలా ఎందరో లాభం పొందుతున్న ఈ ప్రత్యేక వైద్య సౌకర్యాలకు అదనంగా **దంత పరీక్షల నిర్వహణకోసం సుమారు రూ. 30 వేలు ఖర్చుకాగల దంతాలను ఎక్సరేతీసే యంత్రం కొనుగోలుకై** బాబా ప్రేమికులు తగిన సహాయం అందించాలని ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, శ్రీ వై.స్.రావ్ (090175 - 1910, 98481-11671) ఒక ప్రకటనలో కోరారు.





## బాబా సందేశం



**Be angry with none,**

**but your own weakness**

నీ బలహీనతలపై కోపం చూపాలిగాని,

ఇతరులమీద కాదు.

- మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

ఉత్తర ప్రత్యుత్తరాలకు
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. ఫోటో వ్యాఖ్యా 6
3. ఎ.వి.రాఘవులు 8-17
4. తెలుగువారి అతిథిగృహం 18-19
5. లార్డ్‌మెహెర్ 20-23
6 విశాఖలో మెహెర్ మహిళ సహవాస్ 24
7. నూతన మానవాళి 26-29
8. కొత్త పుస్తకం 30
9. పావగడ సహవాస్ 31-33
10. మెహెర్‌బాబా ప్రకృతినివాళి 34-35
9. బాటసారులు 36-37
10. వరదలు 38
11. జీవిత సభ్యులు 39

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# అవతారుని 41వ అమరతిథి

41వ అవతారుని అమరతిథి సందర్భంగా 2010 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1, మధ్యాహ్నం 12 గంటలదాకా ఎగువ మెహెరాబాద్‌లోని బాబా సమాధి సమక్షంలో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, యావన్మంది బాబా ప్రేమికులు అమరతిథికి హజరుకావల్సిందిగా బాబా ట్రస్ట్, చైర్మన్, శ్రీ భావూకల్చూరి ఒక ప్రకటనలో కోరారు. యాత్రికులను జనవరి 30 ఉదయం 8 గంటల నుంచి మెహెరాబాద్‌లో ఏర్పాటుచేసే బసలోనికి అనుమతిస్తారని ఆయన అన్నారు. అమరతిథికి హాజరు కాగోరువారు దిగువ మెహెరాబాద్‌లో తగిన వసతి సౌకర్యం పొందగోరువారు, "**అమరతిథి డొనేషన్స్ పేరున** రూ.50/- మనీ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా **2010 జనవరి 7లోగా** అందునట్లు ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది. ఈ నగదు పంపుతూ అమరతిథిలో పాల్గొనే స్త్రీ, పురుషుల వివరాలు విడివిడిగా ప్రత్యేకంగా తెలియజేయవల్సిందిగా ఆయన కోరారు.

**అడ్రస్సు - అమరతిథి డొనేషన్స్, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్‌బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహరాష్ట్ర - 414 001.**

జనవరి 30 నుండి మెహెరాబాద్‌కు విచ్చేయు ప్రేమికుల సౌకర్యార్థం అహ్మద్‌నగర్ రైలు స్టేషన్, బస్టాండ్‌లనుండి స్థానిక ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనగోరువారు శ్రీ మెహెర్‌నాథ్. బి.కల్చూరీ,అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం.31, కింగ్స్ రోడ్, **అహ్మద్‌నగర్,** మహారాష్ట్ర-414 001, చిరునామాకు 2009 డిసెంబరు 31వ తేదీ లోపల తెలియచెయ్యాలని వారు కోరారు.

అలాగే పరుపులు అద్దెకు తీసుకొనదలచినవారు రూ.45/- చొప్పున ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది.

**శ్రీ అశోక్ సేర్, విలాస్ మండప్, శని చౌక్, జునా మంగల్‌వార్ బజార్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 001**

ముందుగా అమరతిథి డొనేషన్స్ పంపలేనివారు, దిగువ మెహెరాబాద్‌లోని ఎంక్వైరీ కౌంటర్‌లో రూ.100/- చెల్లించి ఎంట్రీ టోకెన్ పొందవచ్చునని శ్రీ భావు పేర్కొన్నారు.

అమరతిథికి మెహెరాబాద్‌దాకా వెళ్ళలేనివారు, అవతారుడు సమాధి అయిన రోజు - జనవరి 31న, మధ్యాహ్నం 12 నుండి 12.15దాకా వారెక్కడున్నా సరే, బాబావారిని స్మరిస్తూ మౌనం వుండవల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ రోజున సమీప బాబా సెంటర్‌ను తప్పక సందర్శించవల్సిందని సూచించారు.





సంపాదకీయం

# అమరతిధి

1969 జనవరి 31న మెహెర్‌బాబా మెహెరాజాద్‌లో తన భౌతిక దేహం త్యజించారు. అనంతరం ఆయన శరీరాన్ని 1927 ప్రాంతంలోనే మెహెరాబాద్‌లో చిన్న కొండపై బాబావారు ముందుగా నిర్మించుకున్న సమాధిలో వుంచారు. అప్పటినుండి ప్రతి ఏడాది జనవరి 31న మెహెర్‌ప్రేమికులు మెహెర్‌బాబా అమరతిథిని పెద్దఎత్తున జరుపుకుంటున్నారు. 2010 జనవరి 31న 41వ అమరతిథి ఏర్పాట్లులో భాగంగా బాబా ట్రస్టు చేపట్టే కార్యక్రమాల వివరాలతో ట్రస్టు ఒక ప్రకటన ఇటీవల విడుదల చేసింది. వేలాదిమంది యాత్రీకులు అమరతిధికి విచ్చేస్తారు. జనవరి 30, 31, ఫిబ్రవరి 1తేదీలలో మెహెరాబాద్‌కు పలు ప్రాంతాలనుంచి విచ్చేసే యాత్రీకులతో కిటకిటలాడుతుంది. బాబావారి దర్శనం కోసం ఆ రెండురోజులూ బాబా సమాధిని 24 గంటలూ తెరిచే వుంచుతారు. యాత్రీకులకు బాబా వారి దర్శన సౌకర్యార్థం ముందుగానే టోకన్లు ఇస్తారు. ఎక్కువసేపు క్యూలో నిల్చునే పనిలేకుండా, ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా నిర్మలంగా అవతారుడిని దర్శించుకునే ఏర్పాట్లు ఈ రెండురోజుల్లో చేస్తారు. అవతారుని దివ్య సమాధి చాలా నిరాడంబరంగా, దివ్యకాంతులు వెదజల్లుతూ వుంటుంది. అమరతిధిలో బాబా సమాధిని దర్శించుకున్నవారి అనుభవం ఒక్కొక్కరిది ఒక్కో రీతిలో వుంటుంది. ఆ అనుభవం కోసమే ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్నామన్నట్లు పలువురు భావించడం కద్దు. మెహెర్‌బాబా సమాధి ప్రాంగణం చాలా ప్రశాంతంగా, నిర్మలంగా, నిశ్శబ్దంగా వుంటుంది. సాంప్రదాయపు పూజలు, పూజాదికాలు, ఆరతులు, హుండీలు, అర్చక స్వాములు ఇవేవీ కానరాని ఒక అరుదైన దైవత్వం ఉట్టిపడే ప్రేమమయ ప్రాంగణం మెహెరాబాదలోని బాబా సమాధి. అవతారుడు విచ్చేసేవారందరికీ తన ప్రేమమయ దివ్య దర్శనం అందిస్తారని బాబా ప్రేమికులు అనేకమంది చెప్తారు. ఈ దివ్య ప్రాంగణాన్ని అమరతిధి వేడుకలలో తప్పక దర్శించుకోవాలనుకోవడం ముదావహం. ఈ ఏడాది మెహెరాబాద్‌లో ప్రత్యేకంగా తెలుగువారు నిర్మించుకున్న ఆంధ్రుల అతిధి గృహంలో కూడా భారీ ఎత్తున వసతి సౌకర్యాలు ముఖ్యంగా వృద్ధులు, చంటిపిల్లల తల్లులు, మహిళలకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా అమరతిధికి హాజరవ్వాలంటే పూర్వజన్మ సుకృతం కావాలి. అమరతిధికి వెళ్ళదల్చినవారు చివరినిముషందాకా ఆగకుండా తగిన ఏర్పాట్లుకు నేడే శ్రీకారం చుట్టవల్సింది. ఇటీవల భారీ వరదలతో కర్నూలు, మహబూబ్‌నగర్, గుంటూరు, కృష్ణా జిల్లాలు భారీగా నష్టపోయాయి. స్థానిక ప్రజానీకం ఎంతగానో నష్టపోయి రిక్తహస్తాలతో వున్నారు. పలువురి ప్రాణాలు జలమయమయ్యాయి. అలా చనిపోయనవారి ఆత్మలకు శాంతి కలగాలని, స్థానిక ప్రజలు త్వరలో కోలుకోవాలని అవతార్ మెహెర్‌బాబాను మనం ప్రతి ఒక్కరికోసం వేడుకుందాం. ప్రార్థనలు చేద్దాం.. ...

# క్లిక్..




**మేం ఇటీవల మెహెరాజాద్‌కు వెళ్ళాం. మెహెరాజాద్‌లో** బాబా సమావేశమయ్యే గదిలోకి వెళ్ళగానే ముందుగా ఎడమచేతి వైపున ఈ ఫోటో కన్పించింది. వెంటనే క్లిక్ మనిపించాం, మెహెర్‌బాబా పాఠకులకోసమని... ఇంగ్లీషులో ఏముందంటే....

**నా కస్సలు గర్వం లేదని గొప్పలు చెప్పొద్దు. చిమ్మ చీకటిలో, నల్లని రాయిమీద, నల్ల చీమ కాలు కన్పించినంతైన గర్వం తప్పక నీలో తొణికిసలాడుతుంది. కాబట్టి నేను గర్విష్టిని కానని చెప్పొద్దు. ఇకపోతే, భూమిలోంచి ఒక పెద్ద పర్వతాన్ని గుండు సూదితో పెకలించడం చాలా సులువేమోగానీ..... నీలోని ఆ ఇసుమంత గర్వాన్ని తొలగించడం చాలా కష్టం. అని, సద్గురు జామీ ఉవాచ. పాఠకుల స్పందన కోరుతూ.... ఎడిటర్...**





# మిర్యాలగూడాలో బాబా సహవాస్

**(సంచారి.)**



అక్టోబరు 6, 7 తేదీలలో నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడాలో బాబా సహవాస్ కడు రమ్యంగా నిర్వహించారు. అక్టోబరు 7వ తేదీ నాడు మెహెర్‌బాబా తన అక్షర ఫలకాన్ని త్యజించిన రోజుగా స్మరించుకుంటూ పలు చక్కని ప్రసంగాలు బాబా ప్రేమికులు శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ పి.యస్.కె.శర్మ, శ్రీమతి దుర్గా కుమారి చేశారు.

స్థానిక సెంటర్ నిర్వాహకులు శ్రీ గోపగాని నర్సయ్యగారి స్వీయరచనతో కూడిన గీతాలను శ్రీనిబాబు, చెన్నై ఆలాపించిన గీతాలను – విముక్త్యాలాపన –సి.డి.లను, అలాగే మెహెర్ గీతాలు – సి.డి.లను శ్రీ నోరి హనుమంతరావు, కోఠి సెంటరు అవిష్కరించి ప్రేమికులందరికీ అందజేశారు. శ్రీ బి. రామక్రిష్ణయ్య సంకలనం చేసిన బాబా ప్రవచనాల సారం – గ్రంధాన్ని మాజీ సభ్యులు, ఎ.పి.పి.యస.సి, శ్రీ కె.వి. సత్యనారాయణ అవిష్కరించి బాబా సందేశాలపై ప్రసంగించారు. హైదరాబద్ సెంటర్ ప్రేమికులు శ్రీమతి సీతామహాలక్ష్మి, శ్రీమతి క్రిష్ణవేణీలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన – మెహెరామాయి – నిలువెత్తు చిత్రపటాన్ని – స్థానిక సెంటర్‌లో అలంకరించారు. సహవాస్‌లో భాగంగా, మెహెర్‌బాబాను దర్శించుకున్న బాబా ప్రేమికులు వారి అనుభూతులు వివరిస్తూ –శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ నోరి సూర్యనారాయణ, శ్రీ యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, శ్రీ సీతారామస్వామి, విజయవాడ, శ్రీమతి క్రిష్ణవేణి, శ్రీమతి సీతామహాలక్ష్మి, తదితరులు చక్కగా ప్రసంగించారు. రెండు రోజుల సహవాస్‌లో తొలిరోజున అఖండనామ సంకీర్తన, శ్రీనిబాబు భజనలు, అనంతరం స్థానిక పురవీధుల గుండా నిర్వహించిన నగరసంకీర్తనా కార్యక్రమాలు ప్రేమికుల మదిలో చిరకాలం నిలిచేలా వున్నాయి. శ్రీ గోపగాని పలు ప్రాంతాలనుంచి విచ్చేసిన ప్రేమికులకు చక్కని ఆతిథ్యం ఇవ్వడమే కాదు, ప్రేమికులందరికీ అవతారుని అందమైన లామినేటెడ్ చిత్రపటాలు జ్ఞాపికలుగా బహుకరించారు.

*(గత సంచిక తరువాయి)*

**అవతారుని ఆంధ్రా పర్యటనలో నా అనుభవాలు**

# ఎ.వి.రాఘవులు



## మృదువైన 'బ్రెడ్'

ఆ రాత్రే రంగారావు, చలపతిరావుగార్ల సంభాషణలో ఉదయమే బాబాయొక్క అల్పాహారంలో పెట్టవలసిన 'బ్రెడ్' విషయం చర్చకు వచ్చింది. ఇంత అర్ధరాత్రి సమయంలో బాబాకు కావలసిన మంచి మృదువైన 'బ్రెడ్' ఎక్కడ దొరుకుతుందని రంగారావుగారు అంటుండగ నేను విని నాలో నేను చాలా సంతోషపడ్డాను. కలకత్తాలోని "గ్రేట్ ఈస్టర్న్ హొటల్" నుంచి మాతోపాటు తెచ్చిన రెండు 'బ్రెడ్'లు పనికిరావచ్చు. కానీ, నేను కొంచం సంకోచించాను. ఎందుకంటే, అవి నిజానికి వేము ప్రయాణంలో తినడానికని కొన్నవి. బాబాకోసం కాదు కదా?!

మాతో వచ్చినవారు రకరకాల తినుబండారాలు తేవడం వలన ప్రయాణంలో ఈ బ్రెడ్ వాడలేదు. ఎలాగైతేనేం నా దగ్గరున్న బ్రెడ్ల సంగతి రంగారావుగారికి నెమ్మదిగా తెలియజేశాను. ఆయన ఎంతో సంతోషించి ఇంత మంచి బ్రెడ్లు ఏలూరులో దొరకవు. అవి నిజానికి





మీ కోసం కాదు. బాబా కోసమే మీరు తేవడం జరిగిందన్నారు. ఒక్కొక్కసారి ఇటువంటి చిన్న విషయాలు కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ఆ విధంగా నా దగ్గరున్న బ్రెడ్‌ను బాబా కోసం పంపడం జరిగింది.

## బాబాకు పరిచయం చేయనందుకు

ఆ తరువాత మరో చెప్పుకోదగ్గ విశేషం ఏమంటే, శ్రీ రంగారావు వాగ్దానం చేసినట్టుగా మరునాడుదయమే మా కలకత్తా బృందమంతా బాబా దర్శనం చేసికొని బాబాకి పూలమాలలు వేశాం. మాలో కొంతమంది ముందురోజు రాత్రే తగిన పూలు తీసుకొన్నాం. ఆ తర్వాత వేకువజాముకల్లా పూలదండలుగా అల్లడం జరిగింది. శ్రీ రంగారావు సలహా ప్రకారం మేమందరం ఉదయం 5 గంటలకు బాబా విడిది చేసిన తోటలోకి చేరుకున్నాం. శ్రీ మాణిక్యాలరావు, వారి కుటుంబం, శ్రీ వాడ్రేవు రామారావు, కలకత్తా, సంత్రాగచ్చి, భిలాస్‌పూర్, టాటానగర్, ఖరగ్‌పూర్‌ల నుంచి వచ్చిన వారందరం కల్సి మొట్టమొదటిసారిగా మెహెర్‌బాబా యొక్క దివ్య మంగళ రూపాన్ని దర్శనం చేసుకున్నాం. యుగావతారుడైన బాబా దర్శనం మొదటిసారిగా చేసుకున్నందుకు సంతోషంగానైతే ఉందికాని, శ్రీ రంగారావు మమ్ముల్ని బాబాకు పరిచయం చేయనందుకు, మేం తెచ్చిన పూలమాలలతో బాబాను అలంకరించలేకపోయినందుకు ఒకరకంగా అసంతృప్తిగా ఉంది. ఆ రోజు ఇలా 11 గంటల వరకు అసంతృప్తిగానే ఉన్నాం. సరిగ్గా అదే సమయానికి అందరూ తోటవిడిచి వెళ్ళవలసిందిగా హెచ్చరించారు. సో॥ ఏరుచ్ కట్టా సుబ్బారావుగారితో సహా అక్కడున్న అందరూ తోట విడిచి వెంటనే వెళ్ళాలని బాబా ఆదేశించినట్లు విజ్ఞప్తి చేశారు. అయితే, మేం తెచ్చిన ఈ పూలదండల్ని ఏం చెయ్యాలనే చింత మమ్ముల్ని వెంటాడింది. నాతో ఉన్నవాళ్ళు ఈ తీర్చలేని వాగ్దానాలతో విసుగుచెంది, కోపంతో దండలనేమి చేయాలని రుసరుసలాడటం మొదలెట్టారు. బాబా విడిది చేసిన గృహం బైట, వరండాలో శ్రీ రంగారావు గీచిన మెహెర్‌బాబా చిత్రపటాలతో పాటు– సద్గురువులైన హజ్రత్ బాబా జాన్, ఉపాసినీ బాబా, సాయిబాబాల చిత్రపటాలు ఉన్నాయి. నేను తప్ప మా బృందంలోని వారందరూ వారితో తెచ్చిన పూలదండలన్నింటినీ ఆ చిత్రాలకు వేసేశారు. బాబాకు మాల వేయాలనే నాలోని తీవ్ర వాంఛ ఏవిధంగానైనా తీర్చుకోవాలనే దృఢనిశ్చయంతో నేనైతే, మామిడితోట నుంచి దూరంగా వెళ్ళదల్చుకోలేదు. బాబా ఆజ్ఞమేరకందరూ తోట విడిచి వెళ్ళిపోయారు. నేనైతే ఆ తోటలోనే మామిడిచెట్ల వెనకాల, అక్కడక్కడా కన్పడకుండా అలాగే నిలబడిపోయాను. బయటకు వెళ్ళే ముఖద్వారం మూసేశారు. తోటలో ఇంకెవ్వరూ లేరు. బాబా కాటేజిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సో॥ ఏరుచ్ వరండాలో కాపలాగా ఉన్నారు. వరండాలోనే ఒక మూల నుంచి మరొక మూలకు పచార్లు చేస్తూ బాబా తనకిచ్చిన డ్యూటీ సో॥ ఏరుచ్ చేస్తున్నాడు.

కొంతసేపైన తర్వాత ఆ మామిడిచెట్ల వెనుక నుంచి నేను నెమ్మదిగా బాబా గదివైపు వచ్చాను. సో॥ ఏరుచ్ నన్ను దూరం నుంచి గమనించి కోపంగా కళ్ళెర్ర చేశారు. బాబా గదివైపు రావద్దని, అక్కడ నుంచి వెంటనే బైటకు వెళ్ళమని నాకు సౌంజ్ఞ చేశారు. దాంతో నేనక్కడే ఆగిపోయి ఏరుచ్‌నే నా దగ్గరకు రమ్మని పిలిచాను. సో॥ ఏరుచ్ నా దగ్గరకు వచ్చి "నీవు ఎవరవు? తోటలో ఎందుకుండిపోయావు?" అని అడిగారు. నేను కలకత్తా నుంచి వచ్చానని చెప్పగానే ఆయన కొంచెం కోపాన్ని తగ్గించి " ఏం కావాలి నీకు" అనడిగారు. వెంటనే ఆయనకు నా పూలదండల ఉదంతాన్ని వివరించాను. ఈ విషయంలో మాకు సాయం చేయవలసిందిగా కోరాను. మీరెంతమందున్నారని అడిగారు. 30/40 మందిమి ఉన్నామని చెప్పాను. ఈ విషయాన్ని నేను బాబాకు తెలియజేస్తాను. ఈ లోపల మీ బృందాన్ని తీసుకొచ్చి సిద్ధంగా ఉండండి అన్నారు. నేను వెంటనే తోట బైటకు పరుగులాంటి నడకతో వెళ్ళాను.

ఉదయం జరిగిన సంఘటన వల్ల నేనెంత చెప్పినా నన్ను వారు నమ్మలేదు. కొంతమందైతే, అప్పటికే అక్కడ నుంచి వెళ్ళి పోయారు. మిగిలినవారు ఎలాగో నా మాటలపై నమ్మకముంచి తోటలోకి వచ్చారు. అప్పటికే బాబా తన విశ్రాంతిని విడిచిపెట్టి వరండాలోకి వచ్చి మాకోసం ఎదురు చూడడం గమనించాం. సరిగ్గా అప్పుడే సో॥శతృఘ్నకుమార్ పరుగున వచ్చి బాబా మీకోసం ఎదురు చూస్తున్నారు. తొందరగా రమ్మన్నారు. బాబా దగ్గరకు చేరేసరికి తిరిగి మాలో పూలదండల సమస్య తలెత్తింది. చేతుల్లో దండలు లేవు. నాతో ఉన్నవారు ఇక చేసేదిలేక అంతకు ముందే వరండాలోని చిత్రాలకు వేసిన పూలదండలను తిరిగి తీసుకుని మేమందరం హృదయ పూర్వకంగా బాబాకు పూలదండలు సమర్పించాం.

ఆ తర్వాత మమ్మల్ని బాబా తన గదిలోకి తీసుకెళ్ళారు. సో॥ ఏరుచ్ ముందుగా నన్ను బాబాకు పరిచయం చేశారు. నేను మా బృందంలోని మిగతా వారందరినీ బాబాకు పరిచయం చేశాను.

## ఆ అనుభవం...

మెహెర్‌బాబా మా అందరిని ఆ ప్రక్కనే ఉన్న మరొక గదిలోకి తీసికెళ్ళి వరుసలో నిలబడమన్నారు. మొదట, బాబా తన ప్రేమజల్లును కురిపిస్తూ నన్ను కౌగలించుకుని తన్ను ప్రేమిస్తూ ఉండమని చెప్పారు. బాబా దివ్య కౌగలింతలో మా తనువు పులకరించింది. ఆ అనుభవం మాటల్లో వర్ణించడానికి వీలుకాదు. నాకే కాదు, బాబాను ఆలింగనం చేసుకున్న అక్కడున్న వారందరికి ఇదే అనుభవం– అనుభూతీను. వీరందరు చాలామంది ఇప్పుడు వారెక్కడుంటే అక్కడ బాబా కేంద్రాలుగా మారిపోయారు. బాబా ప్రతి ఒక్కరిని





ఆలింగనం చేసుకుంటూ "నన్ను ప్రేమించండి" అని చెప్పేవారిందుకే నేమో!? బాబా ప్రతి ఒక్కరితో ఇలా అంటున్నప్పుడు పరిచయంచేస్తూ ప్రక్కనే నిలబడ్డ నా నోటి నుంచి కాకతాళీయంగా "అవునుబాబా, నిన్ను ప్రేమిస్తాను" అనేవాణ్ణి. అప్పుడు బాబా నావైపు తిరిగి అకస్మాత్తుగా నన్ను ఆలింగనం చేసుకునేవారు. అప్పుడు కలిగిన ఆ అనుభవాన్ని ఇప్పుడు గుర్తుచేసుకోవాలంటేనే కష్టంగా ఉంది. ఆ తరువాత ఏరుచ్ మమ్ముల్ని ఉద్దేశించి "ఇక మరేమి లేదు కాబట్టి, మీరందరూ నిష్క్రమించండని విజ్ఞప్తి చేశారు. బాబా కూడా తన కుర్చీ నుంచి నవ్వుతూ లేచి ఆ గదిలోనే ఉన్న పళ్ళలో నుంచి ఒక పెద్ద అరటి పండును తీసి తన స్వహస్తాలతో, దివ్య ప్రసాదాన్ని మాకిచ్చారు. మేమందరం ఆ ఒక్క పండునే సంతోషంగా పంచుకుని తిన్నాం. ఈ విధంగా ఏలూరులో బాబా యొక్క మొదటి ఆంధ్రా పర్యటనలో అనేకమందికి అనేక అనుభవాలు కలిగాయి.

బాబా ఏలూరులో ఉన్న ఏడు రోజులలో, బాబా యొక్క అనుమతితోనే తనకూడా వచ్చిన సుమారు 60 మంది మండలి సభ్యులకు రకరకాల వంటకాలతో బాబా ప్రేమికుల ఇళ్ళలోనే భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

బాబాతో వచ్చిన మండలి సభ్యులందరికీ వారి తిరుగు ప్రయాణానికి ఏలూరు రైల్వే స్టేషను నుంచి ఒక బోగీ ఏర్పాటు చేయమని కార్యక్రమం ఆఖరిరోజున సో॥ విష్ణుమాస్టరు శ్రీ రంగారావు ద్వారా నన్నడిగారు. వెంటనే నేను, ఖిలాస్‌పూర్ రామారావు కలిసి రైల్వే స్టేషనుకు వెళ్ళి స్థానిక అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ని ఈ విషయమై సహాయం కోరాం. బాబా దయవల్ల మొత్తం బృందానికి ఒకే బోగీలో సీట్లు ఇవ్వడానికి ఆయన అంగీకరిచారు. మిగతా ప్రయాణికులకు ఏవిధమైన ఇబ్బంది కలుగరాదని బాబా ఆజ్ఞ మేరకు తగిన ఏర్పాట్లు ముందుగానే చేయవలసి వచ్చింది. వాల్తేరు– పూనా ప్యాసింజరు రైల్లో బాబా, ఆయన మండలి సభ్యులు అందరూ తిరుగు ప్రయాణమయ్యారు. సహాయ స్టేషను మాస్టరు ముందుగానే చేసిన వాగ్దానం మేరకు బాబాకు ఆయన మండలి సభ్యులకు రైలు బోగీలో ప్రత్యేకంగా , మిగతా ప్రయాణీకులకు ఇబ్బంది కలుగకుండా సీట్లు కేటాయించారు.

### బాబాకు పూలమాల

ఏలూరు నుంచి బాబా తిరుగు ప్రయాణంలో పూనే వెళ్ళేముందు బాబాకు పూలమాల వేయాలనే దృఢమైన కోరిక నాకు కల్గింది. కానీ స్టేషనులో నేను చేసిన ఏర్పాటు గురించి విష్ణుమాస్టరుకి తెలియజేయడం కోసం నేను వెంటనే తోటకు తిరిగి వెళ్ళవలసి రావడం వలన బజారుకు వెళ్ళి పూలదండ కొనే సమయం నాకు దొరకలేదు. అది సాయంత్ర సమయం. రైల్వే స్టేషన్‌కి వెళ్ళబోయే ముందు కూడా బాబా అనేకమందికింకా దర్శనమిస్తున్నారు. ఎ.సి.టి.ఓ. శ్రీ చలపతిరావు బాబాను కలిసి బాబాకు పూలమాల

వేయబోయాడు. బాబా అందుకు అంగీకరించలేదు. మరొకతను కూడా బాబాకు పూలదండ వేయడానికి ప్రయత్నించినా బాబా అందుకు అంగీకరించలేదు. శ్రీ చలపతిరావు తిరిగి పూలమాల వేయబోయేసరికి, ఆయనవైపు బాబా చాలా కోపంగా చూసేసరికి పూలమాల వేసే ప్రయత్నం విరమించుకున్నారు. అయితే నేనేమో బాబా కోసం పూలమాల తీసుకురాలేకపోయానని మనసులో భాధపడ్తున్నాను. ఈలోగా శ్రీ చలపతిరావు దగ్గరున్న పూలదండను తీసుకొని నేనే బాబాకు వేస్తే బాగుంటుందన్న స్వార్థపూరిత ఆలోచన నాలో కల్గింది. ఇంతలో శ్రీ చలపతిరావు మరోమారు పూలమాల వెయ్యాలని ప్రయత్నించాడు. కానీ ప్రయత్నం ఫలించలేదు. బాబా మామిడి తోటనుంచి రైల్వేస్టేషనుకి బయలుదేరే సమయం దగ్గరపడింది. నేను శ్రీ చలపతిరావు దగ్గరకు వెళ్ళి బాబా బయల్దేరే సమయం దగ్గరపడింది. మరోమారు పూలమాల వేసే ప్రయత్నం చేయమని గుర్తుచేశాను. 'నేనింక బాబాకు పూలమాల వేయదల్చుకోలేదు. మూడుసార్లు ప్రయత్నించాను. మూడుసార్లు ఆయన అంగీకరించలేదు. అది కూడా ఆయన 'ఇచ్ఛ' అనుకుంటున్నాను. నాల్గవసారి ప్రయత్నిస్తే ఏమైనా జరగవచ్చు కూడా అని అంటూ కావాలంటేనా దగ్గరున్న ఈ పూలదండను దబ్బులు ఏమీ చెల్లించని షరతుపై మీరే తీసుకుని, బాబాకు అర్పించే ప్రయత్నం చేయండి అని అన్నారు. నేను ఆ దండను సంతోషంగా తీసుకొని, బాబాకు అర్పించే ప్రయత్నం చేస్తానన్నాను. నేను ఆ దండను సంతోషంగా తీసుకొని, రైల్వే స్టేషనుకి వెళ్ళాను. అయితే నేను రైల్వేస్టేషనుకి చేరేసరికి ఫ్లాట్‌ఫారం మీద బాబా నిలబడి ఉండగా ఆయన చుట్టూ మండలి సభ్యులు, ప్రేమికులు గుమ్మిగూడి ఉన్నారు. శ్రీ చలపతిరావు కూడా అక్కడే ఉన్నారు. నేను బాబాకు దగ్గరగా వెళ్ళగానే, ఆశ్చర్యంగా బాబాయే నావైపు రాగా, నేను బాబాకు ఆ మాలను సమర్పించాను.

బాబాకు పూలమాల వేయాలనే ప్రగాఢమైన నా కోరిక నెరవేరింది. కాని శ్రీ చలపతిరావు బాబాకు దండ వేయాలని ఎంతగా ప్రయత్నించాడో, అది నెరవేరలేదు. ఆయనిచ్చిన దండని నా నుంచి బాబానే స్వీకరించారు. ఇందులోని మర్మమంతా బాబావారికే తెలియాలి. ఈ సంఘటన తర్వాత బాబాకు పూలమాల సమర్పించాలనే స్వార్థమైన కోరిక నాకెప్పుడూ కలగలేదు. అంతేకాకుండా, యుగావతారుడైన బాబాకు అర్పించవలసింది భౌతికంగా దొరికే పూలమాల కాకుండా హృదయం నుంచి వెలువడే స్వచ్ఛమైన నిజాయితీతో కూడిన పూలమాలని నేను తెలుసుకొనేటట్లు బాబా చేశాడు. ఈ విధంగా బాబా నన్ను లోతుగా అలోచించేటట్లు చేశాడు.

## తేనీరు

బాబా ఏలూరు నుంచి బయలుదేరడానికి రెండురోజులు ముందే విజయవాడకు తిరిగి వెళ్ళిన శ్రీ మాణిక్యాలరావు, శ్రీ రంగారావు ద్వారా మెహెర్‌బాబాకు తన చిన్న





కోరికనొకదాన్ని పంపారు. అదేమంటే, విజయవాడ రైల్వేస్టేషన్‌లో బాబా మండలి సభ్యులందరికీ టీ ఏర్పాటు చేయడానికి బాబా అనుమతి ఆయన కోరారు. ప్రియతమ బాబా కొన్ని షరతులతో ఆయన కోరికను అంగీకరిచారు. ఆ షరతులు ఏమంటే-

1) రైల్వే ప్లాట్‌ఫారం మీద బాబా దగ్గరకు ఎవ్వరూ రాకూడదు.

2) మెహెర్‌బాబా రైలు బోగీలో కూర్చున్నచోట ఉన్న కిటికీ ప్రతి ఐదు నిముషాల కొకసారి తెరువడమౌతుంది. అప్పుడే స్థానిక ప్రజలు బాబా దర్శనం చేసుకోవాలి.

3) బాబా దగ్గరకు వచ్చి ఎవరూ ఏ కోరికలు అడుగరాదని షరతు విధించారు.

ఈ వివరాలన్నీ విజయవాడలోని శ్రీ మాణిక్యాలరావుకు వెంటనే తెలియజేశారు.

ఏలూరు నుంచి బయలుదేరే రోజైన 28.1.1953న విజయవాడ నుంచి శ్రీ మాణిక్యాలరావు ఇంచుమించు ప్రతి గంటకొకసారి శ్రీ రంగారావుకు టెలిగ్రాం ద్వారా సమాచారం పంపుతున్నారు. శ్రీ రంగారావు, శ్రీ రాఘవులు బాబా మండలివారితో కలిసి ఏలూరు నుంఛి రైలులో రావాల్సిందని విజయవాడలో బాబా మండలికి టీ ఇచ్చే ఏర్పాట్లలో వారు తమకు సహాయం చేయవల్సిందని శ్రీ మాణిక్యాలరావు తరచు ఇస్తున్న సమాచారంలో పేర్కొన్నారు. అయితే ఏలూరు రైల్వే స్టేషనులో బాబా బయల్దేరేముందు, బాబాతో పాటు స్థానిక ప్రేమికులెవరూ రైల్లో ప్రయాణించరాదని బాబా తన ఆజ్ఞగా ప్రకటించారు.

బాబా బృందంతో విజయవాడ వరకు కలిసి రావడానికి శ్రీ రంగారావు బాబా అనుమతి కోరగా బాబా దానికి అంగీకరించలేదు. శ్రీ రంగారావు తన కుమారుడు సూర్యప్రకాశ్‌తో పవర్‌పేట స్టేషన్ నుంచి నేరుగా తమ ఇంటికి వెళ్ళమని బాబా ఆజ్ఞాపించారు. ఆ తర్వాత నేను వెళ్ళి బాబాతో కలిసి విజయవాడ వరకు రావడానికి అనుమతి కోరాను. నా ముఖంకేసి చూసి 'నీవు రావచ్చని అనుమతి ఇస్తూ, నీవు పక్కబోగీలో మాత్రమే ప్రయాణం చేయాలి' అని ఆజ్ఞాపించారు. అయితే నేను తప్ప స్థానిక ప్రేమికులెవరూ విజయవాడ రాకూడదని బాబా గట్టిగా ఆదేశించారు.

అవతార్ మెహెర్‌బాబా, ఆయన బృందాన్ని తీసుకెళ్తున్న ఆ ప్యాసింజరు రైలు ఏలూరు, విజయవాడల మధ్య ఏడు స్టేషన్‌లలో ఆగింది. రైలు ఆగిన ప్రతి స్టేషన్‌లోనూ బాబా దర్శనం కోసం అనేకమంది గుమిగూడటం జరిగింది. విజయవాడకు దగ్గరలోనే సిగ్నల్స్ కోసం ఎదురు చూస్తోంది. ఇంతలో గుణదల రైల్వేస్టేషన్ మాస్టరు ఏనుగు దంతంతో చేసిన ఒక ప్లేటు పట్టుకొని బాబా దర్శనం కోసం వచ్చారు.

ఆ ప్లేటులో కొన్ని బిస్కట్లు, ఆరతి కర్పూరం ఉన్నాయి. మోకాళ్ళవరకు ధరించిన ధోవతి. నుదుట విభూతితో ఆయనెంతో ఆతృతగా బాబావైపు రాసాగారు. అయితే ఆయన

రాకను గమనించిన సో॥ పెండు బాబా ఉన్న బోగీ దగ్గరకు వెళ్ళనివ్వకుండా ఆయన్ని ఆపేసాడు. వారిద్దరి మధ్య చాలా వాదోపవాదాలు కూడా జరిగాయి. ఇదంతా చూసిన నేను వెంటనే నా బోగీ నుంచి దిగి, ఆ స్టేషన్ మాస్టరు దగ్గరకెళ్ళి "సో॥ పెండు చెప్తోంది నిజమని, బాబా ఆజ్ఞమేరకే ఆయన అలా చెప్తున్నారని" చెప్పాను. అయినా ఆయన ఆ మాటలేమీ పట్టించుకోలేదు.

ఇక చేసేది లేక సో॥ పెండు బాబా దగ్గరకు వెళ్ళి ఈ విషయం చెప్పగా, బాబా ఆయనకు దర్శనమివ్వడానికి ఒప్పుకున్నారు. స్టేషన్ మాస్టరు వెంటనే బాబా ఉన్న బోగీలోకి వెళ్ళారు. ప్రియతమ బాబా దివ్యదర్శనం చేసుకొన్న వెంటనే స్టేషన్ మాస్టరు ఎంతో సంతోషంతో, ఒకవిధమైన తన్మయత్వంలో కొన్ని శ్లోకాలను వల్లిస్తూ బాబాకు హారతినిచ్చారు. బాబా ఆయన్నుదీవించి ప్లేటులో ఉన్న బిస్కట్లను తన దివ్య హస్తాలతో స్పర్శించారు. పరవశించిన ఆ స్థితిలోనే స్టేషన్ మాస్టరు ఆ బిస్కట్లను బోగీలోని వారికి ప్రసాదంగా పంచిపెట్టడానికి ఉపక్రమించగా, బాబా వెంటనే " ఈ ప్రసాదం నీకు, నీ కుటుంబ సభ్యులకు మాత్రమే. మరెవ్వరికీ కాదు" అని బాబా ఆయన్ని హెచ్చరించారు. దాంతో, ఆయన రైలు దిగి వెళ్ళడంతో రైలు విజయవాడకు బయల్దేరింది.

విజయవాడకు రైలు చేరేసరికి రాత్రి సుమారు 8.30 నిముషాలయింది. శ్రీ మాణిక్యాలరావు, వారి బృందం తేనీరు ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నారు. ఎక్కువ పాలతో ప్రత్యేకంగా చేసిన టీ మండలి సభ్యులందరూ సేవించి చాలా ఆనందించారు. ఈలోగా బాబా దర్శనం కోసమై ఒక పెద్ద గుంపు బాబా ఉన్న బోగీవైపు వచ్చింది. ఇంతకు ముందే బాబా ఇచ్చిన ఆజ్ఞమేరకు ప్రతి ఐదు నిముషాలకు ఒకసారి బాబా కూర్చున్న సీటు దగ్గర కిటికీ తెరువగా అక్కడ గుమిగూడిన వారు బాబా దర్శనం చేసుకున్నారు.. విజయవాడ రైలు స్టేషనులో బాబా ఉన్న బోగీ దగ్గరకు అంతమంది జనం ఎలా చేరుకున్నారో ఒక్క బాబాకు తప్ప మరెవ్వరికి తెలియదు. ప్లాట్‌ఫారంపై ఉన్న పోలీసులు కూడా ఆ గుంపుని నియంత్రించలేకపోయారు.

బాబా దర్శనం కోసం వచ్చిన ప్రతి ఒక్కరు ఆయన్నుంచి ఏదో ఒక సహాయం అర్థించడం మొదలెట్టారు. ఏదో వ్యాధితో బాధపడుతున్నామని ఒకరు, తన బంధువు దీర్ఘరోగంతో ఉన్నాడని ఇంకొకరు, తీరని కష్టాల్లో ఉన్నామని కొంతమంది మొరపెట్టుకోసాగారు. ఇదంతా చూసి కోపంతో బాబా "మీరంతా ఎక్కడనుంచి వచ్చారు? వీళ్ళను ఇక్కడకు పిలిచిందెవరు? వాళ్ళ రోగాలను, వారి బంధువుల రోగాలను నివారణ చేయమని ఎందుకడుగుతున్నారు? నేనేమైనా వైద్యుణ్ణా. వాళ్ళ రోగాలను తగ్గించడానికి? తంత్రాలు చేయడానికి నేను వచ్చానా? ఇవన్నీ వారెందుకడుగుతున్నారు?" ఈ ప్రశ్నలన్నంటికీ జవాబు చెప్పడం ఒక పెద్ద సమస్య అయింది. నిజానికి అంతమంది జనం అక్కడికెలా చేరారో ఎవరికీ తెలియదు. కార్యక్రమం





నిర్వాహకులను తప్ప, బాబా దర్శనం కోసం ఎవరినీ పిలవడం జరగలేదు. బాబా ఆ రైలులో వస్తున్నట్లు ఏదోవిధంగా తెలిసి, ఇంతమంది అక్కడకు చేరుకోవడం జరిగింది.

బాబాకిటువంటివి ఇష్టంలేకపోయినా, మానవాళిపై ఆయనకున్న అపారమైన దయవలన పైన చెప్పిన విధంగా రకరకాల కోరికలతో వచ్చే ప్రతివారికీ " నా నామాన్ని 101 సార్లు జపించండి" అని బాబా తన సందేశంలో చెప్పారు. తన దివ్యాధికారంతో అక్కడున్న ప్రతి వారికి తన నామజపాన్ని ప్రతిదినం నూటొక్కసారి చేస్తూ అలా (1953) ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగించమన్నారు. అక్కడకు వచ్చిన వారందరూ కాకపోయినా, కొంతమందైనా బాబా ఇచ్చిన ఈ ఆజ్ఞను తప్పక పాటించి ఉంటారు. బాబా ఆజ్ఞమేరకు అందరూ చేసి ఉంటే బాబా యొక్క పవిత్ర నామజపంలో వారి వారి రుగ్మతలు పోవడమే కాకుండా, ఆధ్యాత్మిక లబ్దిని కూడా పొందే ఉంటారు. ఈ విషయం భగవంతుడైన బాబాకే తెలుసు. తన నామ జప మంత్రాన్ని ఎందుకిచ్చారో! ఈవిధంగా రోజూ 101 సార్లు చేసే తన నామ జపమనే దివ్యౌషధాన్ని ప్రసాదించి అందరినీ సంతోషపెట్టారు. విజయవాడ స్టేషన్‌లో జరిగిన ఈ గొప్ప సంఘటన చూసిన ప్రతివారు ఆశ్చర్యచకితులయ్యారు.

ఇదిలా ఉండగా, రైలు బయలుదేరడానికి కొన్ని క్షణాల ముందు ఒక సినిమాహాలు మేనేజరైన ఒక వ్యక్తి తన భార్యతో సహా కంగారుగా విజయవాడ రైల్వేస్టేషన్‌కు రావడం జరిగింది. అయితే బాబా ఏలూరులో ఉన్నన్ని రోజులూ ఆయన బాబా దర్శనం చేసుకున్నాడు. ఆయన, నన్ను కలిసి తన భార్యయొక్క ఆరోగ్యం బాగాలేదని, ఆ విషయం గురించి బాబాకు తెలియజేయవలసిందిగా నన్ను కోరాడు. ఆయన భార్య ఏదో జబ్బుతో బాధపడుతూ చాలాకాలం నుంచి అనారోగ్యంగా ఉందని చెప్పాడు. వెంటనే నేనాయనకు ఈ విషయంలో బాబా చాలా కోపంగా ఉన్నారన్న సంగతి, జనం ఇటువంటి కోరికలు బాబాను కోరడం ఇష్టంలేదన్న విషయం చూసింది చూసినట్లు అంతా సవివరంగా ఆయనకు చెప్పాను. ప్లాట్‌ఫారంపై బాబా మిగతా వారందరికి ఇంతకు ముందే చెప్పిన విధంగా, రోజుకు 101 సార్లు బాబా నామజపం చేయమని ఆయన భార్యకు కూడా అదేవిధంగా చేయమని చెప్పాను. దీంతో ఆయనేమీ తృప్తిపకడపోగా, అటువంటి సలహా ఇచ్చినందుకు నా పట్ల విసుక్కున్నట్లనిపించింది. ఇంత మంది బాబాను కలుసుకోగా నా భార్య అనారోగ్యం గురించి కూడా బాబాకు తెలియజేయడంలో తప్పేముందని నాతో అనడంతో నాకిష్టం లేనప్పటికి, తప్పని పరిస్థితుల్లో సో॥ ఏరుచ్ దగ్గరకు వెళ్ళి ఈ విషయాన్ని లోపలనున్న బాబాకు తెలియజేయవలసిందిగా కోరాను. అయితే, ఏరుచ్‌తో ఈ విషయం చెప్పిన తర్వాత నాలో భయాందోళనలతో కూడిన నిస్సత్తువ చోటుచేసుకుంది. బాబా ఉన్న ఆ బోగీ నుంచి దూరంగా వెళ్ళి భయంగా నిలబడ్డాను. నేను భయపడినంత

పనీ జరిగింది. మరో రెండు నిముషాల్లోనే "రాఘవులు- రాఘవులు" అంటూ సో॥ ఏరుచ్ నన్ను పిలవడం వినపడింది. దాంతో బాబా ఉన్న రైలుబోగీ దగ్గరకు వెళ్ళడం నాకు తప్పనిసరైనంది. అయితే స్వేచ్ఛగా మాత్రం కాదు, జరిగిన తప్పే మరల చేసినందుకు గుండెనిండా భయంతో, ఆందోళనతో నేను ఆయన దగ్గరకు వెళ్ళాను.

**నేనవరో నీకు తెలుసా?**

బాబా కూర్చున్నచోట కిటికీ తెరుచుకుంది. బాబా తన చేతిలో అక్షరఫలకంతో కిటికీలోంచి బాబా కోపంగా చూస్తున్నారు. అంత కోపంలోనూ అక్షరఫలకం సాయంతో "నేనెవరో నీకు తెలుసా? నేను సామాన్య మానవుడ్ని కాను. నేను చెప్పేది నీకర్థమవుతోందా? నేను సామాన్య మానవుడ్ని కాదు. నేను సనాతనుడను. అదే సనాతనుడను. నేను చెప్పేది నీకు అర్థమౌతుందా? ఇవన్నీ ఎందుకు? మందులిచ్చి రోగాలను తగ్గించే వైద్యుణ్ణి కాను నేను. తంత్రాలు చేసే మాంత్రికుణ్ణి కాదు. సనాతనుడనైన ఆదిదేవుడనే నేనని తెలుసా?" అని కోపంగా బాబా తన అక్షరఫలకంపై నాకు చూపించారు.

బాబా యొక్క ప్రతి మాటకు నా నోటి నుంచి "అవును బాబా " అని మాత్రమే సమాధానం వస్తోంది. బాబా చెప్పడం పూర్తయిన తరువాత ఆయన్ని చూస్తూ 'బాబా నాకేమీ తెలియదు. వారి కోరికను ఏరుచ్ ద్వారా తెలియజేశాను' అన్నాను. ఆ తరువాత బాబా తన దివ్యాధికారంతో ఇలా అన్నారు. "సరే నామజపాన్ని రోజుకి 101 సార్లు చేయమను. ఆమె ఆరోగ్యం గురించి ఏవిధంగాను బాధపడవలసిన అవసరం లేదు. ఆమెను నేను క్షమించాను" అని బాబా తిరిగి నాతో అన్నారు.

బాబా చెప్పినదంతా ఆమెకు తెలియజేశాను. ఆ తర్వాత, 1980లో ఒకసారి నేను ఆ కుటుంబాన్ని కలవడం జరిగింది. కృష్ణా పుష్కరాల సందర్భంలో విజయవాడ ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటుచేసిన అవతార్ మెహెర్‌బాబా స్టాల్‌కి భార్యభర్తలిద్దరూ వచ్చారు. ఆమె ఆనందారోగ్యాలతో సర్వసామాన్యంగా ఉంది. రెండు సంవత్సరాల క్రితం కూడా నేనొకసారి ఆమె భర్తను కలిసినపుడు ఆమె అన్నివిధాల ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశాడు. బాబాయొక్క లీలలను హృదయపూర్వకంగా అనుభవించవలసిందే కానీ మాటలలో చెప్పడం చాలా కష్టం. పై ఉదంతంతో అన్ని సందేహాలు మటుమాయమయ్యాయి.

ఏలూరులో ఉండగా ఒకరోజు బాబా విశ్రాంతి తీసుకొంటున్న సమయంలో, అకస్మాత్తుగా మండలి సభ్యుడైన గుస్తాద్‌జీతో కలిసి బాబా విడిది గృహం బయటకు వచ్చారు. అక్కడ నుంచి కొన్ని గజాల మెహెర్ నిలయం వైపు, మరల తిరిగి మెహెర్ నిలయం నుంచి విడిది గృహం వైపు చాలాసార్లు తిరగడం జరిగింది. అలా నడుస్తున్నంతసేపు బాబా మాత్రం చాలా గంభీరంగా కనిపించారు. సో॥ ఏరుచ్ మాత్రం





బాబాకు దూరం నుంచి అక్కడున్న జనానికి బాబా దగ్గరకు వెళ్ళవద్దని, ఆ సమయంలో ఏమైనా జరుగవచ్చునని హెచ్చరిస్తున్నారు. ఈ విధంగా సుమారు 20 నిముషాలు జరిగింది. ప్రతి వ్యక్తి కూడా ఆ సమయంలో బాబా దగ్గరకు వెళ్ళడానికి భయపడ్డారు. బాబా ఆ టైంలో తన విశ్వకార్యక్రమంలో మునిగి ఉన్నారని ప్రస్ఫుటంగా తెలిసింది. ఆ విశ్వ కార్యక్రమమేమిటో ఎవరికి అర్థంకానిది. అటువంటి గొప్ప సంఘటన బాబా ఏలూరులోని కట్టా సుబ్బారువుగారి తోటలో ఉండగా జరిగింది. ఆ విధంగా అవతారుడైన మెహెర్‌బాబా యొక్క ఉనికితో ఆ ప్రదేశమంతా పునీతమైంది.

శ్రీ కట్టా సుబ్బారావు, మరికొంత మంది నిలబడి ఉండగా, తోట నుంచి బయలుదేరేముందు "భగవంతుడు తప్పకుండా శ్రీ కట్టా సుబ్బారావు కోరిక తీరుస్తాడు" అని బాబా అన్నారు నేను ఇక్కడ ఏడు రోజులుండడం వలన, తోటవైపు తన చూపుడు వేలు చూపిస్తూ ఈ ప్రదేశం నా స్పర్శతో పునీతమైంది. నేనిక్కడ కూర్చున్నాను. నిద్రపోయాను, భోజనం చేశాను. విశ్వకార్యక్రమం చేశాను" అటువంటి గొప్ప సందర్భంలో, కేడీఆర్ఎం మొదలగు వారందరితో కలిసుండి, ఆనందించే అవకాశం నాకు కలిగింది అని బాబా అన్నారు.

50 సంవత్సరాల క్రితం భగవంతుడైన మెహెర్‌బాబా భౌతికంగా ఈ పవిత్ర ప్రదేశంలో జరిగిన సంఘటనలను గుర్తుతెచ్చుకొనే భాగ్యం మనకు కలిగింది. **సమాప్తం**

# మెహెర్‌బాబా వార్షిక సభ్యత్వం

చాలామంది బాబా ప్రేమికులు తమ వార్షిక సభ్యత్వం బాకీలున్నారు. కొందరయితే, రెండు మూడేళ్ళనుంచి బకాయిపడ్డారు. ఈ ఏడాది నేటిదాకా సభ్యత్వం పంపినవారు కేవలం 300 మంది మాత్రమే. ఐనప్పటికీ ప్రతినెలా క్రమం తప్పక పుస్తకాలు అందరికీ పోస్టులో పంపుతున్నాం. దయచేసి Subscription due వున్నవారు తమ సభ్యత్వం వెంటనే పంపి సహకరించవల్సిందిగా కోరుతున్నాం.

అలాగే, జీవిత సభ్యత్వం రెండు దఫాలు చెల్లించినవారు కూడా, మొదటి దఫా చెల్లించి కొన్నేళ్ళు పైబడినా వారి రెండవ విడత సభ్యత్వం నేటిదాకా పంపలేదు. దయచేసి తమ రెండవ విడత తక్షణం పంపవల్సిందిగా మనవి.

బాబా ప్రేమికులు తమ బంధు, మిత్రులందరిచేత మెహెర్‌బాబా సంచిక జీవిత సభ్యులుగా చేర్పించి పత్రిక పురోభివృద్ధికి సహకరించ ప్రార్థన.

# ఇది తెలుగువారి అతిథి గృహం



**ఆంధ్రుల అతిథి గృహం ప్రక్కనే శ్రీమతి & శ్రీ కె.యస్. ఆర్. ప్రసాద్ తమ సొంత ఇంటిని నిర్మించుకుంటూ, విజయదశమినాడు శంఖుస్థాపన చేశారు .**

మన సాంప్రదాయ పద్ధతులతో మెహెరాబాద్‌లోని ఆంధ్రుల అతిథి గృహం మొదటి అంతస్థు పనులకు ఈ నెల విజయదశమినాడు శ్రీకారం చుట్టారు. సుమారు రు. పది లక్షల అంచనాలతో ఈ పనులు ప్రారంభించారు. చేపట్టిన పనులన్నీ డిశంబరు మాసాంతానికి పూర్తి అవుతాయి. 41వ అమరతిధికి విచ్చేసే బాబా ప్రేమికుల్లో సుమారు నూరుమందికి డార్మెంటరీ సౌకర్యాలు కల్పించాలన్నది లక్ష్యం అని కార్యదర్శి శ్రీ వై.యస్.రావ్ తెలిపారు. ప్రస్తుతం గ్రౌండు ఫ్లోర్‌లో 30 మందికి పైగా వసతి లభిస్తోంది. తెలుగువారు గర్వపడేలా చేపట్టిన ఈ అతిథి గృహాన్ని ఈ దఫా మెహెరాబాద్ వెళ్ళిన పక్షంలో తప్పక దర్శించండి. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి శ్రమతో కూడిన నిర్మాణపు పనులను చేపట్టిన శ్రీ రావ్‌గారికి నిర్మాణపు పనులకు అవసరమైన తగిన ఆర్థిక సహాయం సకాలంలో అందించి ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి బాబా ప్రేమికుడు, బాబా సెంటర్‌కు వుందని గమనించాలి.





మెహెరాబాద్‌లోని ఈ అతిథి గృహం ప్రక్కనే శ్రీమతి శ్రీ కె.యస్. ఆర్. ప్రసాద్ గారు తమ సొంత ఇంటిని నిర్మించుకుంటున్నారు. ఈ ఇంటి శంఖుస్థాపన కూడా విజయదశమినాడే జరిగింది.

ఈ కార్యక్రమాలకు మెహెరాబాద్‌లోని బాబా ప్రేమికులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ, శ్రీ జాల్ భాయ్, శ్రీ భిలాస్‌పూర్ రామారావ్, రమేష్ జంగ్లీ, ఖండాలే, ఇలా పలువురు తమ కుటుంబసభ్యులందరితో కల్సి హాజరయ్యారు. ఓ పెద్ద వేడుకలా కార్యక్రమం చక్కని విందుతో ముగిసింది.

అతిథి గృహానికి విరాళంగా ఎవరి శక్త్యానుశారంవారు పంపవల్సింది.

కాగా, జీవిత సభ్యత్వం... రూ. 25 వేలు గా నిర్ణయించారు. మరిన్ని వివరాలకు కార్యదర్శి శ్రీ వై.యస్.రావ్, ఫోన్..09011751910, 0241-2548937 సంప్రదించగలరు.

## ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్

**ఫోన్: 0241- 2548544**

ఆంధ్రా రెస్ట్‌హౌస్‌లో భోజన వసతిలకోసం రోజు మొత్తానికి రూ. 70 /- చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ మొత్తంలో - భోజనం (లంచ్ & డిన్నర్), టీ (ఉ. 6-6.30), తిరిగి బ్రేక్‌ఫాస్ట్ & టీ (ఉ.8-9) లభిస్తాయి.





# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

సద్గురువులు, అవతారులకి మరణం అంటే పట్టదు. చావు చాలా అప్రధానమైన విషయం వారికి.

ఎవరు కన్నుమూసినా వాళ్ళ కళ్ళు చెమర్చవు.

ఎందుకోతెలుసా? బ్రహ్మాండమంతా వాళ్ళ దృష్టిలో చాలా చిన్న బిందువు వంటిది.

మానవశరీరాన్ని కొబ్బరికాయ పీచుతో పోల్చవచ్చు. పీచుమొత్తం పీకేసినా, కొబ్బరికాయ ఏమీకాదు కదా.

అలానే ఆత్మకు కూడా చావులేదు.

ఎన్ని వేల శరీరాలు పడిపోయినా, ఆత్మకి ఏమీ కాదు.

ఆత్మ అనశ్వమైనది. ఎల్లప్పుడూ, ఎల్లవేళలా జీవించి వుంటుంది.

ఆకలివేస్తే మీరు భోజనం చేస్తారు.

తిన్న అన్నం అరిగాక, శంక నివృత్తి అంటారు.

కాలవ గట్టుకో, మరుగు దొడ్డికో వెడతారు.

మీ శరీరంలో నుంచే వస్తోంది మలమంతా. అయ్యో ఇది నాది. నా శరీరంలోది. నా మలం అంటూ కంటతడిపెడతారా?

లేదు కదా? మరి ఎవరైనా కన్నుమూస్తే, మీరెందుకు కంటతడిపెడతారు. కన్నుమూయడమంటే శరీరాన్ని వదిలేయడమే కదా? ఆత్మకి ఆహారం వంటిది శరీరం. మరి ఆ శరీరాన్ని ఆత్మ వదిలివేస్తే బాధపడడం దేనికి.

ఆత్మకోసమే శరీరం. ఆత్మ పురోగతికి శరీరం వొక మాధ్యమం.

శంకా నివృత్తి అయ్యాక, శరీరం తేలికపడుతుంది. మళ్ళీ ఆకలివేస్తుంది. ఏదో వొకటి నోట్లో తీసుకొంటారు.

అలానే ఆత్మ కూడా పాత శరీరం వదిలిపెట్టాక ఇంకో శరీరంలోకి వెడుతుంది. ఇంత దానికోసం ఎందుకు బాధపడతారు.





అయ్యో నా వాడు పోయారంటూ ఏడుస్తారు ఎందుకని.

ఇంకోమాట. వొక శరీరాన్ని వదిలి మరో శరీరంలోకి ఆత్మ వెళ్ళడం, అదే చావు, పుట్టకలు, సృష్టిలో సహజం. ఈ ప్రకృతి నియమాన్ని ఎవరూ మార్చలేరు అని బాబావారు పేర్కొన్నారు.

డిశంబరు 21వ తేదీన బాబావారు కొత్త ఆర్డరు జారీ చేశారు. దాని సారాంశం ఏమిటీ అంటే, టీచర్లు ఎవరూ ఆశ్రమం పిల్లలని చేత్తో తాకకూడదు. ఈ ఆజ్ఞ ప్రిన్సిపాల్‌కి కూడా వర్తిస్తుందని బాబా స్పష్టం చేశారు.

పిల్లలని చేత్తో తాకితేనేమిటి, తాకకపోతేనేమిటి.

దీని కోసం రాద్ధాంతం ఎందుకు అని అనుకొంటున్నారా పాఠకమహాశయా, అయితే వినండి.

బాబావారి ప్రతి నిర్ణయం వెనుక, ప్రతి ఆదేశం వెనుక ఎంతో కొంత నిగూడార్థం వుంటుంది. ఇప్పుడు ఈ పిల్లల విషయంలో ఇచ్చిన ఆర్డరులోనూ మాటలకు అందని అర్థం వుంది.

ఆశ్రమ పిల్లలు బాబా ప్రేమామృతంలో మునిగి తేలుతూ ఎన్నో గొప్ప అనుభూతులు పొందుతున్న సంగతి మీకు తెలుసు కదా. ఈ దశలో మరొకరు ఎవరైనా తాకితే వాళ్ళకి షాక్ తగలవచ్చు. ఈ ప్రమాదం తప్పిద్దామనే బాబావారు ఆశ్రమం పిల్లలని ప్రిన్సిపాల్ కానీ, టీచర్లుకానీ తాకకూడదని స్పష్టంగా ఆదేశించారు.

45 రోజులుగా, రోజూ, బాబావారు సృష్టి రహస్యాలు చెప్తున్నారు పిల్లలకి. ఒక రోజున జగత్తు ఎలా ఏర్పడిందీ చెపితే, ఇంకో రోజున సంస్కారాలు అంటే ఏమిటి, అవి ఎలా ఏర్పడతాయి, వాటిని వదిలించుకోవడం ఎట్లాగా అనే సంగతులు వివరించారు. మనం వున్న ఈ భూమండలం ఒక్కటే కాదు ప్రపంచం అంటే, భగవంతుని సృష్టిలో ఎన్నో ప్రపంచాలు వున్నాయి. మీకు కనబడనంత దూరంలో వున్నాయి అని పేర్కొన్నారు ఇంకోసారి. అవి ఎలా ఏర్పడిందీ చెప్పారు. ఇలా రోజుకి వో క్రొత్త సృష్టి వైనం చెపుతూ, డిశంబరు 21వ తేదీన పరిణామ చైతన్యం గురించి మాట్లాడారు. ఈ సంగతి వో పట్టాన అర్థం కాదు కాబట్టి, వో స్కెచ్ గీసి చూపించారు. సంస్కారాలని చీకటితో

పోల్చారు. సూర్యోదయంతో చీకటిపోయి వెలుతురు వస్తుంది. సంస్కారాలనే చీకటిని బాబా నాలుగు దశలుగా విభజించారు. ఒకటి, రెండు, మూడు దశల్లో చీకటి దట్టంగా వుంటుంది. సూర్యుడు కనబడడు.

రాత్రి – రాయి దశ
అర్ధరాత్రి – కూరాకుల దశ
తెల్లవారు ఝాము– జంతువుల దశ
తెల్లవారాక – మనిషి దశ

అని బాబా సృష్టిలో పరిణామదశని పిల్లలకి అర్ధమయ్యేలా చెప్పారు.

తెల్లవారాక – మనిషి దశ మొదటి మూడు దశలు దాటితే మనిషి దశ వస్తుంది. సూర్యోదయంతో ప్రారంభమయ్యే మనిషి దశలో వెలుతురు కనిపించాలి. అయినా సూర్యుడు దర్శనమివ్వడు. చీకటి పోదు.

ఎందుకో తెలుసా? ఎందుకు అంటే సంస్కారాలనే మబ్బులు అడ్డంరావడంతో సూర్యుడు కనబడటం లేదు.

మరి ఇప్పుడేమి చేయ్యాలి? మబ్బుల్ని పారద్రోలాలి. అంటే మబ్బుల మాదిరిగా సంస్కారాలు మాయమెలా అవుతాయి.

వాటిని తగలబెట్టాలి. బూడిద చేయాలి. ఇది ఎలా సాధ్యం బాబా అని అంటారా? అది ఏమంత కష్టమైన పనికాదు.

నన్ను నిత్యం స్మరిస్తే చాలు. నన్ను ప్రేమిస్తే చాలు.

సంస్కారాలు మాయమైపోతాయి. నా స్మరణలో జీవించండి.

నన్ను నిత్యం స్మరించి తరించాలంటే, మీకు యావ పోవాలి. ఇది కావాలి, అది కావాలి, ఇలా చేయాలి, అలా అయితే బాగుంటుందేమో, నన్న మధన, తపన మానాలి. అప్పుడే నేను మీ మనస్సులో గూడుకట్టుకుంటాను, అని బాబా పిల్లలకి చెప్పారు.

డిశంబరు 23వ తేదీన మరో సంగతి చెప్పారు.

బాబావారి మేనమామ మాసాజీ అప్పుడు అక్కడే వున్నారు. బాబా సంగతి మీకు తెలుసు కదా. ప్రతి అంశానికి వో ఉదాహరణ చెప్తారు.

**ఆ వేళ్టి అంశం పరిణామ క్రమంలో ఆత్మ ప్రయాణం.**

ఈ సంగతిని పిల్లలకి అర్ధమయ్యేలా చెప్పాలని తమ మేనమామనే ఉదాహరణగా తీసుకున్నారు.

ఇప్పుడు మాసాజీ మా మామయ్య. ఆయన సంగతే తీసుకోండి.

పుట్టినప్పుడు రాయిగా వున్నాడు. ఏడేళ్ళు వచ్చే సరికి లోహంగా మారాడు అనుకోండి.





లోహం తర్వాత దశ కాయగూరలు. అయినా రాయి, లోహంగావున్నా కాయగూరలుగా మారినా ఆయనలో మార్పులేదు. ఆయన ఎప్పటికీ మాసాజీ మామయ్యే. రూపం మారింది. ఒక దశ నుంచి మరో దశకి వెళ్ళగానే కొంచం తెలివి కొంచం పెరిగింది. అంతే మామయ్యలో వచ్చిన మార్పు. మరి 14 ఏళ్ళు రాగానే మామయ్య జంతువుగా మారాడు. మరి కొంచం తెలివి మీరాడు. 28 ఏళ్ళకి కోతి అయ్యాడు. అలా కొంతకాలం వున్నాడు. మరో నాల్గేళ్ళలో ఆరు పదులు వస్తాయనుకొంటున్న సమయంలో మాసాజీ మామయ్య మనిషిగా మారాడు.

కానీ మాసాజీ ఆత్మలో మార్పులేదు. ఎప్పటిలానే వుంది.

అన్ని జన్మల్లోకి మానవ జన్మ ఉత్కృష్టమైనది అంటారు కదా . మరి మాసాజీ మామయ్య మానవ జన్మ ఎత్తాడు కదా.

అందుకని సద్గురువులు మాసాజీకి శెహభాష్ చెప్తారనుకొంటున్నారా...

అబ్బే – అదేమీ లేదు. ఎందుకో తెలుసా...సద్గురువు దృష్టిలో మాసాజీ మామయ్య ఇంకా మనిషిగా పుట్టలేదు.

మాసాజీ మామయ్య దృష్టి ఎప్పుడు అంతర్ముఖం అవుతుందో అప్పుడే మాసాజీ నిజంగా పుట్టినట్లు అని సద్గురువుల అభిప్రాయం.

కాబట్టి, దృష్టి అంతర్ముఖం కానివారందరూ ప్రాణంలేని కట్టెల క్రింద లెక్క.

మీరంతా ఆ కోవలో చెందినవాళ్ళే. ప్రాపంచికంగా మీకు ఎన్నో సంగతులు తెలియవచ్చు.

సద్గురువుల దృష్టిలో మీ తెలివితేటలు ఎందుకూ పనికిరావు.

మా సద్గురువులకి మీరు కొరగానివారే. మీరు జీవశ్చవాల క్రిందనే మా లెక్క. జీవమున్న వ్యక్తిగా మారాలనుకుంటే, మీ మనస్సు అంతర్ముఖం కావాలి.

మనస్సులోపలికి చూడటమేమిటి? అంటే, ప్రాపంచిక విషయాల నుంచి దృష్టి తప్పించి పరమాత్మ గురించి ఆలోచించాలి.

ఇది ఎలా సాధ్యం? అసాధ్యంగా కనిపించే ఈ పనిని సాధ్యం చేయగల సమర్ధుడు సద్గురువు. మనస్సుని త్రిప్పే కిటుకు సద్గురువు చేతుల్లో వుంది.

సద్గురువు కృప ఖరీదుకు దొరుకుతుంది.

అక్షరాలా ఖరీదుకే. సద్గురువు ఆశించే మూల్యం మీ ప్రేమ ఒక్కటే.

మీ ప్రేమకు ఆయన కరుగుతాడు. కరుణిస్తాడు అని బాబావారు పిల్లలకి ఓ వింత లెక్క చెప్పారు.

**సశేషం**

# విశాఖలో మెహెర్ మహిళా సహవాస్

## (ప్రకాష్ మెహెర్)



ఇంతవరకూ విశాఖ సెంటరు ప్రతి ఏడాది సెప్టెంబరు నెలలో మెహెర్ మహిళా సదస్సు నిర్వహిస్తోంది. ఐతే ఈ సంవత్సరం ప్రాంతీయ ప్రేమిక సహవాస్‌గా ప్రకటించి, సెప్టెంబరు 9న విశాఖపట్నంతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని మహిళా ప్రేమికులందరి సహకారంతో చక్కని సహవాస్‌ను విశాఖలో నిర్వహించడమైంది.

ఈ కార్యక్రమానికి స్థానిక 3వ అదనపు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి , శ్రీమతి జి. నీలిమ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నేడు సమాజంలో మహిళల కోసం వస్తున్న అనేక చట్టాలు, ప్రత్యేక రిజర్వేషన్లుకు కారణం మెహెర్‌బాబా మహిళాభ్యుదయం కోసం ఆనాడు తీసుకున్న చొరవ వల్లనే సాధ్యమైందని అన్నారు. నేటి సమాజంలో ప్రేమాభిమానాలు మృగ్యమై, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు అనేకం కోర్టులకు వస్తున్న ప్రస్తుత తరుణంలో మెహెర్‌బాబావారి సందేశాలను ఆకళింపుచేసుకుంటే, సమాజం ఒక క్రొత్త అధ్యాయాన్ని అవిష్కరించినట్లౌతుందని ఆమె అన్నారు. న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించకుండా ఆ సమయాన్ని భగవత్ప్రేమలో వుపయోగించినవారవుతారని ఆమె అన్నారు. శ్రీమతి వేణా కుమారి, ఏలూరు, ప్రధాన వక్తగా మాట్లాడుతూ బాబా మహిళలకోసం చేసిన సేవ, నేటి సమాజంలో మెహెర్ ప్రేమిక మహిళల పాత్ర, అనేక విషయాల ఎడల మహిళలకు అవసరమైన అవగాహన, వారు అలవర్చుకోవల్సిన ప్రత్యేక ధృక్పదం ఇత్యాది విషయాలపై చక్కగా ప్రసంగించారు.

**అవతారుని ఆగమనం- దృశ్యనాటికను** శ్రీమతి కె. తులసీ కుమారి, మరో 14మంది కలిసి వినూత్న రీతిలో ప్రదర్శించిన తీరు ఆహుతుల్ని అలరించింది. తెలుగునాట పలు బాబా కేంద్రాలు వీలునుబట్టి ఈ దృశ్య నాటక ప్రదర్శన ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

అనంతరం శ్రీ వల్లూరి నాగేశ్వరరావు రాసిన **జాగృతి - నాటిక** చక్కగా వుంది. ఈ నాటికలో సామాజిక ఆచారాలు, కట్టుబాట్లుకు లోనైన స్త్రీల జీవితాలలో మెహెర్‌బాబా సందేశాలతో వచ్చిన మార్పును ప్రస్పుటంగా చూపారు. ఈ నాటికను కూడా రచయితనుండి పొంది ఆంధ్రాలోని అన్ని బాబా సెంటర్లల్లో స్థానిక ప్రేమికులతో ప్రదర్శనా ఏర్పాటుచేయాలనుకోవడం ఉభయ తారకమే.... ❀





# నాగపూర్‌లో బాబా సహవాస్

## (మా ప్రత్యేక ప్రతినిధి, పరిమి సూర్య కామేశ్వర శర్మ)

నాగపూర్‌లో అక్టోబరు 10, 11 తేదీలలో పెద్ద ఎత్తున మెహెర్ ప్రేమిక సమ్మేళన్ జరిగింది. నాగపూర్‌లోని స్థానిక రామ్‌నగర్‌లో గల అగ్రశేణ్ భవన్‌లో బాబా సమ్మేళనం ఎంతో ఘనంగా నిర్వహించారు. మెహెరాబాద్ నుంచి మెహెర్‌నాథ్ కల్చూరీ, జాల్ ఖంబాటా, జిల్‌పిల్‌వార్ మాధవరావు, ఎ.కె.అబ్రా, శాలిగ్రాం శర్మ, బి. రామక్రిష్ణయ్య తదితరులు బాబా సందేశాలపై ఆసక్తికరంగా ప్రసంగించారు. నాగపూరు పురవీధులగుండా అక్టోబరు 11న ఏర్పాటుచేసిన నగరసంకీర్తన, అవతారుని చిత్రపటంతో జరిపిన ఊరేగింపు స్థానిక ప్రజలు పదికాలాలపాటు మరచిపోలేని రీతిలో వుంది. అందంగా అలంకరించిన తెల్లని అశ్వాలు, వాటి వెనకాతల ఐదు మోటారు వాహనాలు, అవతారుని చిత్ర పటం, ఆ వెనుక 20 మంది మహిళలు పసుపు-మామిడాకులునింపిన కుండలు తలలపైవుంచుకుని సాంప్రదాయ రీతిలో నృత్యంచేస్తూ, బాబా నామ్‌ధున్ చేస్తూ, భజన కీర్తనలు ఆలాపిస్తూ నడిచిన బాబావారి ఊరేగింపు చాలా చక్కగా, హృద్యంగావుంది. చక్కని సాంస్కృతిక కార్యక్రమాలు, బాబా ఫిల్ము షోలతో పాటు హమీర్‌పూర్ బ్యాండు, నాగపూర్, జబల్‌పూర్, అమరావతి, హమీర్‌పూర్, కాన్పూర్ ప్రేమికుల భజనలు ఆకర్షనీయంగా వున్నాయి.

## డెహ్రాడూన్ సహవాస్

నాగపూర్ సహవాస్ ముగిసిన తర్వాత అక్టోబరు 13 నుండి ప్రారంభమవపతున్న డెహ్రాడూన్ బాబా సహవాస్‌కు బయల్దేరాము. ముందుగా హరిద్వార్‌నుండి పాదయాత్ర అక్టోబరు 13, బుధవారం సుమారు 200 మంది ప్రేమికులతో మొదలయింది. బాబా నామం లయబద్ధంగా జపిస్తూ బాబా ప్రేమికులు తన్మయత్వంతో ముందుకు కొనసాగారు. హరిద్వార్ నుండి డెహ్రాడూన్‌కు పాదయాత్రతో రెండవరోజు సాయంత్రానికి చేరతారు. అనంతరం దూన్‌లో సహవాస్ ఏర్పాటుచేశారు. నా ఈ నివేదిక పంపేనాటికి మేం హరిద్వార్ నగర పొలిమేరలు మాత్రం దాటాం. మిగిలిన వివరాలు నవంబరు సంచికలో అందించగలను.

## నిర్యాణం

కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన బాబా ప్రేమికులు శ్రీ పేంట్‌కర్ మలహరి, S/o రాజారాం, కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 8.10.2009 గురువారం ఉదయం 4.30 నిముషాలకు బాబాను స్మరిస్తూ బాబాలో ఐక్యమయ్యారని కరీంనగర్ ప్రేమికులు తెలిపారు.

# నూతన మానవాళి

## (డిస్‌కోర్సెస్ ఆధారంగా)

**శ్రీమతి వా(డేవు దుర్గాకుమారి.**

ఈ యుగములో మెహెర్‌బాబా అవతరణము కట్టకడపటిది. అందుచే విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది.

నిరాకారుడైన భగవంతుడు, మానవరూపమును దాల్చి, భూమిపైన అవతరించి, ఆయా దేశ, కాల, మాన పరిస్థితులను బట్టి తన దివ్య ప్రణాళికను రూపొందించుకొని, దానిని అమలుపరచి, ధర్మసంస్థానము చేసి, మానవులకు సుఖ, శాంతులను నెలకొల్పి తన అవతారమును చాలించుచుండును.

త్రేతాయుగమున శ్రీరామునిగా వచ్చినపుడు, ద్వాపరయుగమున శ్రీకృష్ణునిగా వచ్చినపుడు ధర్మము అధికపాళ్ళలో నుండుటచే కొలదిమంది రాక్షసులను వధించినచో ధర్మసంస్థాపనము జరిగెడిది.

కాని ప్రస్తుత పరిస్థితి చాలా భిన్నముగా ఉన్నది. ప్రతివానిలోను రాక్షస ప్రవృత్తి పెచ్చు పెరిగి పోవుటచే ఏ కొలదిమందినో వధించినచో శాంతి, సామరస్యములు నెలకొనవు. అందుచే ఈ యుగవతారుడైన మెహెర్‌బాబా యొక్క దివ్య ప్రణాళిక కడుభిన్నముగా తయారుచేయబడినది. డిస్‌కోర్సెస్‌లో ప్రస్తుత సంక్షోభములు, కారణములు, పరిష్కారములు మొదలగు అనేక అంశములను “నూతన మానవాళి” అను అధ్యాయములో వివరముగా తెల్పినారు. సంగ్రహముగా వానిని మననం చేసుకుందాం.

**ఇరువదియవ శతాబ్దము నుండి, మానవుడు ఎదుర్కొనుచున్న సంక్షోభములు- వివరణ**

సాంకేతికముగా మానవుడు చాలా అభివృద్ధిని పొంది, సకలసౌఖ్యములు అనుభవించు పరిస్థితులు, స్థితిగతులు ఉన్నప్పటికి ఆతడు పొందవలసిన రీతిలో ఆనందమును పొందలేక పోవుచున్నాడు. కారణము- ఆతనిలో సార్వజనీన దృక్పథము నశించి, సంకుచిత భావములు పుష్కలముగా నిండియున్నవి. స్వార్థము, అహంకారము, ద్వేషము మొదలగు రాక్షస ప్రవృత్తులు ప్రతివానిని దహించి వేస్తున్నవి.

2. అన్ని మతములు గొప్పవే. ఎవ్వరూ వారి వారి మతములను వీడనవసరము లేదు. ఆయా మతములలోని నియమములను గౌరవించుకొనుచు, తమ తమ వ్యక్తిత్వములను నిలుపుకొంటూ ఇతరుల అంతర్యాన్ని బోధపరచుకునే ప్రయత్నము చేయాలి. పరిశుద్ధత, పవిత్రత, దాతృత్వం మొదలగు దైవీలక్షణములన్ని ఏ ఒక్క మతవిశ్వాసానికి సొత్తుకాదు. ప్రతి అవతారములోను భగవంతుడు బోధించినటువంటి ఏకైక పరమ సత్యము ఇదే. కాని





అన్ని మతములలో గల ఏకత్వభావమును తుంగలోనికి త్రొక్కి, మత గురువులు, రాజకీయ నాయకులు తమ తమ స్వంత భాష్యములు చెప్పుకొనుచు వారి మతఛాందస విధానములకు, వాడుకొనుచు, అమాయక ప్రజలలో అరాచకమును సృష్టిస్తున్నారు. మతం ప్రజలపాలిట మత్తుమంతులా తయారయింది. వినాశకర పరిస్థితులకు దారితీస్తోంది. యుద్ధములు మొదలగు సంక్షోభములను సృష్టిస్తున్నది.

3. ఇవియేకాదు. భూగర్భ, సముద్రగర్భ, అంతరిక్ష పరిశోధనలు, సృష్టికి, ప్రతి సృష్టి చేయాలనే మానవుని అత్యాశ మొదలగు అంశములవలన ప్రకృతిలోని సమన్వయము లోపించి భూకంపములు, సునామీలు, ఓజోన్ పొరచిల్లులు పడుట మొదలగు అనర్థములు వాటిల్లుచున్నవి. పారిశ్రామీకరణ- పచ్చని చెట్లు నశింపజేయుట వలన వాతావరణ కాలుష్యము, అకాలమరణములు సంభవించుచున్నవి. భూమాత మానవుని అవసరములను తీర్చగలదుకాని, అత్యాశను తీర్చలేదుగదా! మారణాయుధముల తయారీ, మానవబాంబుల, ఆత్మాహుతి దళములు మానవునిలోని సమున్నతామానవతావాదం హీనస్థితికి దిగజారుచున్నది.

**ఈ యుగములోని సంక్షోభముల గూర్చి మెహెర్‌బాబా వివరణ**

అవతార్ మెహెర్‌బాబా పై సంక్షోభముల నన్నింటిని ప్రసవవేదన అనుభవించుచున్న ఒక స్త్రీమూర్తి యొక్క పరిస్థితిలో పోల్చినారు. సుఖ ప్రసవము జరిగినవెంటనే ఆ స్త్రీ పరమానందముచెందును. తాను అనుభవించిన బాధనంతయును ఒక్కసారిగా మరచిపోవును. అదే విధముగా ప్రస్తుత సంక్షోభములను తుడిచిపెట్టగల నిర్మాణాత్మక, సృజానాత్మక, నిగూఢ శక్తులు విడుదల అవుతాయి అన్నారు బాబా. అవి మానవునిలో ఆధ్యాత్మిక పురోగమనాన్ని కల్గిస్తాయి. శాశ్వతమైన, నిలకడకల్గిన మార్పులను తీసుకొనివచ్చి సుఖ, శాంతులకు బాటలు వేస్తాయి అన్నారు బాబా. ఇది అంతయును తన దివ్య ప్రణాళికలోని భాగమేనని హామీ యిచ్చారు.

**సంక్షోభములు- మెహెర్‌బాబా సూచించిన నివారణోపాయములు**

1. యుద్ధములు వానికవే సంక్షోభములను సృష్టించవు. అవి మానవునితో గూడుకట్టికొనియున్న స్వార్థపరత్వమునకు, అహంకారమునకు బాహ్య చిహ్నములు మాత్రమే అన్నారు బాబా. యుద్ధములు వ్యతిరేక ప్రచారము చేసినంత మాత్రమున సమసిపోవు. మానవులు జీవితము- దాని యధార్థపు విలువలు తెలిసికోవాలి. వాటిని ఆచరణలో పెట్టుచు యువతకు విద్యార్థులకు భిన్నత్వములో ఏకత్వమును గ్రహింపజేసే పరిస్థితులను కల్పించాలి. జీవితపు అవసరములు తీర్చుకొనుచు, బాధ్యతలను నిర్వర్తించుకుంటూ, భ్రాంతిమయ విలువలలో చిక్కుకొనకుండా ఆధ్యాత్మిక విలువలు కాపాడేటట్లు జాగ్రత్తలు తీసికోవాలి.

2. Self must be eliminated in all spheres of life జీవితము యొక్క అన్నిరంగములలోను స్వార్థమును తొలగించవలెను. నీతోపాటు ఇతరుల సంక్షేమమును, అభివృద్ధిని ఆకాంక్షించవలెను. దానివలన ప్రత్యక్షనిందలు, పరోక్ష నిందలు ఉండవు. అది నీ సుఖ, శాంతులకు దారితీయును.

నీ పరిస్థితులకు, పరిసరములకు అనుగుణముగా నడచుకొనవలెను. ఇవి రెండు రకములు 1) భౌతిక సర్దుబాటు (Material adjustment) 2) ఆధ్యాత్మిక సర్దుబాటు (Spiritual adjustment) భౌతిక సర్దుబాటు, ఆధ్యాత్మిక సర్దుబాటులో ఒక భాగమే. భౌతిక పరిసరములు, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చెసికొను సర్దుబాటును భౌతిక సర్దుబాటు అంటారు. భావోద్రేకములు- సంస్కృతి మొదలగు వానికి సంబందించిన అన్ని రంగములలో స్వార్ధమును తొలగించుకునే ప్రయత్నమును ఆధ్యాత్మిక సర్దుబాటు అంటారు.

**Need for Spiritual experience - ఆధ్యాత్మిక అనుభములు- దాని అవసరము**

ఆధ్యాత్మిక అనుభూతితో కూడిన జీవనము ఉన్నపుడే నూతన మానవాళి సుస్థిరమగు నాగరకతతో విరాజిల్లగలదు. కేవలము బుద్ధిచేత, సిద్ధాంతములచేత గ్రహించిన జ్ఞానము సహాయకారిగా నుపయోగించునుగాని, అంతకు మించిన ప్రయోజనమేమియును చేకూర్చదు.

బాబా దీనిని ఉదాహరణతో వివరించారు. ఇద్దరు మనుష్యులలో ఒకనికి తలనొప్పి వచ్చినది. రెండవవానికి తలనెప్పి అనుభవము తెలియదు. వానికి మొదటివాడు తన బాధను ఎంత వర్ణించి చెప్పినను అతనికి తెలియదు. అనుభవము కాకపోవుటచే బుద్ధిచేత గ్రహింప జాలదు.

అదేవిధముగా ఆధ్యాత్మిక అనుభవముగల్గిన మానవుడే నూతన మానవాళి ఏర్పడుటకు పునాదిరాయి కాగలదు.

**ఆధ్యాత్మిక అనుభములు- దాని స్థానము, స్వభావము**

ఆధ్యాత్మిక అనుభవము బుద్ధికి అందదు. దీనిని నిగూఢానుభవము అందురు. అంతమాత్రముచేత దీనిని అస్పష్టమయినదిగను, గందరగోళములో కూడినదిగను, అనుష్ఠింప దగినది కానిదిగను, మానవచైతన్యమునకు అతీతమైనదిగాను భావించరాదు అన్నారు బాబా. ఇది సత్యదర్శనమే. సంపూర్ణ జ్ఞానస్వరూపమే. జీవితములో ప్రతిక్షణము ఆచరింపదగినది. దైనందిన విధులలో అనుష్టింప దగినది.

పరిమిత మానవ మనస్సు తన హద్దులను దాటి, విశాల దృక్పధమును కల్గియుండి, జీవితమునందలి వివిధ దశలలో సంబంధము కల్గి, ఆత్మజ్ఞానము పొందునట్లు పురోగమించినచో ఈ అనుభవము సాధ్యమగును. జీవితమునందలి వివిధ దశలలో, ప్రాపంచక విధుల నిర్వహణలతో సంబంధము లేనిచో, ఇట్టి ఆధ్యాత్మిక అనుభవములను "Neurotic Reaction" నరములబలహీనత వలన కలుగు ఫలితముగా అభివర్ణించిరి.





2. తమ బాధ్యతలనుండి తప్పించుకొను ప్రయత్నము చేయువారికి ఈ ఆధ్యాత్మిక అనుభవము కలుగనేరదు. అతడు కర్మకాండలతోగాని, సంప్రదాయములతోగాని తాదాత్మ్యయుచెందు ప్రయత్నములు చేసినచో అవి తన పురోగమనమునకు ప్రతిబంధకములు అగును. ఇట్టి బాహ్యరూపములతో అనుబంధమును త్రెంచుకొని, ఆత్మయొక్క హక్కులకు (సత్యము, శాశ్వతము) లోబడి యుండునట్లు ప్రయత్నము చేయవలెను. తద్వారా భ్రాంతులతో, మిధ్యావిలువలలో కూడిన పరిమిత స్థానమును దాటి, అనంత జీవనమునందు ప్రవేశించగలుగును

**Hope for future** - ఉజ్వల భవిష్యత్తుకు ఆశాజ్యోతి ప్రస్తుత సంక్షోభము వలన మానవుడు నిరాశ, దుఃఖము, భయము మొదలగు బాహ్యరూపములచే బాధితుడగుటచేత నూతన మానవాళి ఏర్పచుటకు అవకాశములను గమనించలేదు.

మెహెర్‌బాబా చెప్పిన ప్రకారము ప్రతివారు తమ బాహ్యదృక్పధమును ఆంతరింగకముగా మరల్చినచో వినాశకర శక్తులమధ్యకూడ విముక్తినిచ్చెడి ఏకైక లక్షణము "ప్రేమ" అనుదానిని ఏదో ఒకరూపములో దర్శించగలరు.

కాని ఈ ప్రేమ జాతి, కుల, మత భేదములతో కలుషితమై ఉన్నది. వాని నుండి నూతన, నిష్కళంక ప్రేమ మానవ హృదయములలో జనించునట్లు, వారి హృదయ కవాటములను తెరిచే ప్రయత్నము చేయవలెను.

అపుడు అవతారపురుషులు, సద్గురువులు వలన ఆధ్యాత్మిక జాగృతికల్గి అపరిమితమగు ప్రేమవాహిని అందరి హృదయములలోను ప్రవహించును. ఇట్టి ప్రేమను పొందుటకు అందరూ సంసిద్ధులుగా నుండవలెను. ఈ పవిత్రప్రేమ ఒకరి హృదయము నుండి మరొక హృదయమునకు ధారాళముగా ప్రవహించుటద్వారా మానవజాతి క్రొత్త ఉనికిని, క్రొత్త జీవమును పొందును.

# మెగా డైరీ

శ్రీ బి. క్రిష్ణయ్య రూపొందించిన మెహెర్‌ప్రేమికుల అడ్రస్సులుతో కూడిన మెగా డైరీ ప్రచురణ పూర్తయి పంపిణీ సిద్దంగా వుందన్న సంగతి పాఠకులకు తెలుసు. కాగా, ఈ ప్రచురణను నవంబరు 14, హైదరాబాద్, జూబ్లీ బాబా సెంటరు వార్షికోత్సవ సందర్భంగా విడుదలచేసి మెహెర్ ప్రేమికులకు అంకితమివ్వనున్నామని శ్రీ క్రిష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

కొత్త పుస్తకం

# నమో భక్తః ప్రణశ్యతి

**అ**వతారుని సేవలో తరించి, ధన్యులైన ఓ 50 మంది విశేష జీవనరేఖాచిత్రాలతో కూడిన ఒక చక్కని గ్రంధాన్ని **నమో భక్తః ప్రణశ్యతి** పేరిట – మెహెర్‌బాబా మాసపత్రిక రూపొందించింది. పలువురు బాబా ప్రేమికులు అవతారుని సన్నిధిలో గడిపిన సమాచారాన్ని నేరుగా వారితో ఇంటర్వ్యూలు జరిపి గత ఐదారేళ్ళుగా మెహెర్‌బాబా మాసపత్రికలో దాదాపు ప్రతినెలా ప్రచురిస్తూ వచ్చిన సంగతి బాబా ప్రేమికులందరికీ తెలుసు.

భవిష్యత్తులో పలువురి బాబా ప్రేమికులకు, ముఖ్యంగా యువతరానికి ఉపయోగపడేలా ఆ ఇంటర్వ్యూలన్నింటినీ గ్రంధస్తం చేయడమైంది.

సుమారు 400 పుటలతో త్వరలో మీ ముందుకు రానున్న ఈ గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ ప్రేమతో ఆస్వాదించగలరు.

ఈ పుస్తకంలో ప్రచురించనున్న బాబా ప్రేమికులు –

1. అలోబాజీ 2 ఏరుచ్ జెస్సావాలా 3. ఏడిద సత్తిరాజు 4. ఏ.ఎస్.జగనాథ్ 5. ఏ. నారాయణరావ్, నిజామాబాద్, 6. కళ్యాణ రావు జోషి 7. కాలేమామ 8. కాకాబారియా 9. కైకోబాద్ 10. గుస్తాద్‌జీ 11. గులాబ్ దాస్ పాంచాల్ 12. డా॥ గోహెర్ ఆర్.ఇరానీ 13. చంద్రమౌళీశ్వరరావు జి.వి.జి.కె. 14. డా॥ జి.ఎస్.ఎన్.మూర్తి 15. తారాబాయ్ 16. తాడిమేటి సూర్యకుటుంబ శాస్త్రి 17. డాక్టర్ తోట ధనపతిరావు నాయుడు 18. దశిక ప్రసాదరావు 19. డా॥ దిగంబర్ గాడేకర్ 20. డా॥ దౌలత్‌సింగ్ 21. నోరి ప్రభాకరమ్మ 22. నోరి సీతమ్మ 23. పంకరాజ్ 24. పద్మనాభరావు తోట, 25. పుకార్‌జీ 26 ఫ్రాన్సిస్ బ్రాబజాన్ 27. ఫ్రీనీ నాలావాలా 28. బందెల బాపిరాజు 29. బాలగోపాల భాస్కరరాజు 30. భావూ కల్చూరి 31. రమా కల్చూరీ 32. బిల్ లీపేజి 33. మంత్రవాది శ్రీరామమూర్తి 34. మల్లాది సుశీలాకృష్ణ, 35 మల్లాది గోపాలకృష్ణమూర్తి 36. మాజేటి రామ్మోహనరావ్ 37. మాణిక్యాలరావు 38. మలకపల్లి రామక్రిష్ణ శర్మ (ఎమ్.ఆర్.కె.శర్మ) 39. మెహెర్ మాయ 40 డాక్టర్ ఆర్పీ రావ్ 41. డా॥ రామచంద్రన్ 42. రమణయ్య ఎన్.వి. 43. రాఘవులు ఎ.వి.44. రోషన్ కేరేవాలా 45. శ్యామ్ కేరేవాలా 46. లక్ష్మీకాంత్ థాడే 47. శతృఘ్న కుమార్ 48. సమీర్ దిల్‌జాన్ 49. సుభద్ర 50. ధాకే ఫాల్కర్. యమ్.ఆర్.

కాగా, ఈ పుస్తకం విడుదల గురించిన వివరాలు నవంబర్ 2009 సంచికలో పరిశీలించగలరు.

**– మల్లాది కృష్ణానంద్, సంపాదకులు**





# సెప్టెంబర్ 19, 20లలో పావగడ సహవాస్

**–అన్వేషి**

కర్నాటక రాష్ట్రంలో తుమ్‌కూర్ జిల్లాలోని ఒక తాలూకా కేంద్రం, **పావగడ**. ఇక్కడ టిప్పుసుల్తాన్ కోట వుంది. ప్రసిద్ద శనీశ్వరుని గుడి వుంది. అవతార్ మెహెర్‌బాబా ప్రార్ధనా కేంద్రాన్ని బాబా ప్రేమికులు ఇక్కడ నిర్మించారు.

ఈ కేంద్రం వ్యవస్థాపకులు శ్రీ రాజానాయుడుగారు. వీరి ఆధ్వర్యంలోనే సెప్టెంబరు 19,20 తేదీలలో రెండ్రోజుల బాబా సహవాస్ జరిగింది. శనీశ్వరుని మందిరం ఎదురుగా బాబా సహవాస్ జరగటం విశేషం.

**కార్యక్రమ విశేషాలు–** 19.09.09 సాయంత్రం అవతారుని చిత్రపటంతో పెద్ద ఎత్తున ఊరేగింపు జరిగింది. ఇందుకోసం అందంగా అలంకరించిన వాహనాన్ని ఉపయోగించారు. బాబా ఫోటోలతో వున్న కరపత్రాలు, బాబావారి ఫోటోలు స్థానిక ప్రజలకు అందించారు.

పావగడ, కదిరి, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, హైదరాబాద్, శ్రీకాకుళం సెంటర్ల నుండి విచ్చేసిన ప్రేమికులు భజన గీతాలు మధురంగా ఆలాపించారు. పూనే నుంచి ప్రత్యేక అతిధులుగా వచ్చిన శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ రాజేంద్రమెహెర్, (ఝూన్సీ–కవ్వాలీ), శ్రీ నరేంద్ర థాడే, శ్రీ సురేంద్ర థాడే, శ్రీ దిగంబర్ గాడేకర్ చక్కని భజనలను నిర్వహించారు. శ్రీనిబాబా & పార్టీ, చెన్నై, సినీ ప్లే బాక్ సింగర్ – అంజనా సౌమ్య, తదితరులు చేసిన భజన గీతావళి బాబా ప్రేమికులనందర్నీ ఆకర్షించింది. శ్రీనిబాబా బృందం – **మెహెరాంజలి, నృత్యరూపకం, 'మెహెర్‌లీల** అనే నాటిక చక్కగా ప్రదర్శించారు. ఈ నాటికలో ప్రధాన పాత్ర రామదాసు. అతను రాములవారి భక్తుడు. మెహెర్‌బాబా పరిధిలోకి వచ్చాక బాబాలోనే తన శ్రీరాముడ్ని దర్శించుకుంటాడు. తన పేరును కూడా **బాబాదాస్‌గా** మార్చుకుంటాడు. తన అద్భుత గాన మాధుర్యంతో ఎందరినో ఉత్తములుగా మార్చుతాడు.

ఒక సందర్భంలో ఆ వూరి గ్రామ కరణం కుమారుని ఆరోగ్యం బాగుండదు. విషజ్వరంతో బాధపడుతుంటాడు. ఆ పిల్లవాడిని, కరణంగారిని పరామర్శించేందుకై బాబాదాస్ వారింటికి వెళతాడు. అలా వెళ్ళిన బాబాదాస్, ఆ జ్వరంతో వున్న ఆ పిల్లవాడి శరీరం స్పృశించగానే ఆ పిల్లవాడుకాస్తా, ప్రాణాలు వదిలేస్తాడు. పిల్లవాడి ప్రాణాలు పోవడానికి కారణం బాబాదాస్ వల్లనేనని ఊరంతా కోడై కూస్తుంది. బాబాదాస్ మనస్సు నొచ్చుకుంటాడు. ఎంతగానో బాధపడతాడు. ఈ అపవాదుతో డీలా పడిపోతాడు. అన్యధా శరణంనాస్తి అని బాబాని వేడుకుంటాడు. ఎలాగైనా సరే

ఆ పిల్లవాడికి ప్రాణంపోసి బ్రతికించమని బాబాని వేడుకుంటాడు. ఆశ్చర్యం ఏమంటే, అ దరిమలా ఆ పిల్లవాడు ఆరోగ్యవంతుడౌతాడు. అందరి ఆనందానికి అవధులుండవు. అందరూ సంతోషిస్తారు. ఆ గ్రామస్థులందరూ తమ గ్రామం పేరును **మెహెర్‌పురిగా** మార్చుకుంటారు.

ఈ నాటికలో బాబాదాస్‌గా శ్రీనిబాబు చక్కగా నటించారు.

అనంతరం, స్థానిక మున్సిపల్ చైర్మన్, శ్రీ డి.ఎన్.ధర్మపాల్‌గారిని పావగడ బాబా ప్రేమికులు ఉచితరీతిన సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మపాల్ మాట్లాడుతూ, బాబా కార్యక్రమాలన్నింటికీ తాను తగిన రీతిలో సహకారం అందించగలనని హామీ ఇచ్చారు.

20.09.09 నాటి కార్యక్రమంలో డా॥ గాడేకర్ మాట్లాడుతూ, ఈ పట్టణంలో ఏర్పాటుచేసిన సహవాస్‌లో ప్రేమమయ వాతావరణం కనిపిస్తోందన్నారు. మనందరికీ ప్రధానంగా **వినయం** ముఖ్యం అని అన్నారు. వినయంతో బాబావారి పాదధూళిగా మారగలమని గాడేకర్ గుర్తుచేశారు. అంతేకాదు మనకి తగిన అర్హత వచ్చినపుడు ఆయన సేవాభాగ్యం కూడా బాబా ఇస్తారంటూ గాడేకర్ ఒక ఉదాహరణతో ఇలా చెప్పుకొచ్చారు.

ఒక సందర్భంలో ఒక సద్గురువు దగ్గరకు స్థానిక భక్తుడొకరు వచ్చి సద్గురువు పాదస్పర్శ కోరతాడు. అందుకు సద్గురువు దగ్గరున్న ఆయన శిష్యులు అనుమతించరు. దాంతో బాధగా వెళ్ళిపోతాడతను. అతడు కట్టెతో చేసిన పాదాలు తయారు చేసుకుని వాటినే గురువుగారి పాదాలుగా భావించి, భక్తితో సేవిస్తూ ఉంటాడు.

ఇదిలావుంటే, కొన్నాళ్ళకు గురువుగారి కాళ్ళకు ఏదో వ్యాధిసోకి కాళ్ళు తీసేయాల్సివస్తుంది. కట్టెతోచేసిన కాళ్ళు వుపయోగించమని వైద్యులు సలహా ఇస్తారు. కట్టెతోచేసిన కాళ్ళకోసం శిష్యులు వెతకగా వెతకగా చివరికి ప్రజలు ఈ ఏకలవ్య శిష్యుని పేరు చెప్తారు. ఈయన దగ్గరకొచ్చి అడిగిన వెంటనే తన దగ్గరున్న ఆ కట్టెతోచేసిన కాళ్ళు ఇవ్వడానికి ఇష్టపడతాడు. కానీ ఒక షరతు విధిస్తాడు. అదేమంటే, ఇకపై ప్రతిరోజూ గురువుగారిపాదాలను తాను స్పృశించాలని కోరుకుంటాడు. అందుకు అందరూ అంగీకరిస్తారు. ఆ రకంగా, సద్గురువు ఆ భక్తుని కోర్కె సరైన సమయంలో తీర్చాడని డా॥ గాడేకర్ తన ప్రసంగం ముగించారు.

That is how Master blesses the deserved అనీ అన్నారు.

శ్రీ ప్రతాప్ ఆహిర్ మాట్లాడుతూ తొలి తరంలోని బాబా ప్రేమికులు చాలామంది వృదులయ్యారు. యువత సమిష్టిగా ఉండాలని అన్నారు. ఒకే ధ్యేయంతో పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. సెంటర్‌లో ప్రార్థనలు, ఇంట్లో ప్రార్థనలు చేయడంతో సరిపోదు అన్నారు. సహవాస్‌లు ఎందుకు? అనే భావనతో కొందరున్నారన్నారు. ఇది ఆరోగ్యకర





సంకేతం కాదని ఆయన హెచ్చరించారు. బాబా అక్షర పలకం వదిలేముందు సతారాలో ఓసారి ఏమన్నారంటే, అంతః సంబంధం బలపడేవరకు ఈ బాహ్యావలయం అవసరం అన్నారు. ఒకసారి బలపడి, స్థిరపడితే మరిక ఏమి అవసరంలేదు అని, అప్పటిదాకా యువత సహవాస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనవలసిన అవసరంవుందని హితవు పలికారు.

బాబా సందేశాలు వ్యాప్తి చేయటం, అందరికి తెలియచెప్పటం మన బాధ్యత. అందుకోసం, ఈ మాదిరి సహవాస్ కార్యక్రమాలు ఎంతో అవసరం అని అన్నారు.

ఈ సహవాస్ కార్యక్రమంలో శ్రీ కె.సుబ్రమ్మణ్యం, బెంగళూరు, శ్రీ బి.రామక్రిష్ణయ్య శ్రీ రాజానాయుడు, వెంకోబారావు, శ్రీ. ఎమ్.ఆర్ వెంకటేష్ డిపూటీ మేనేజర్, స్టేట్ బ్యాంక్, శ్రీమతి నీరుమతి పాంచాల్, ఎమ్ మల్లిఖార్జునరావు , ఎన్. హనుమంతురావు, శ్రీ దేవారావ్, శ్రీ ప్రఫుల్ తదితరులు పాల్గొని అవతారుని సందేశాలు వివరించారు.

పావగడ సహవాస్ ఏర్పాటుతో స్థానిక సెంటరు వ్యవస్థాపక అధ్యక్షులు- శ్రీ రాజానాయుడుగారి చిరకాల కోరిక.

రెండ్రోజుల సహవాస్‌ని పావగడలో ఏర్పాటుచేసి, విజయవంతంగా ముగించడంతో ఆయన చిరకాల వాంఛ తీరినట్లైందని స్థానిక పెద్దలు అభిప్రాయపడ్డారు.

# పెరికేడులో బాబా సహవాస్

కృష్ణాజిల్లా పెరికేడు బాబా సెంటరు మూడవ వార్షికోత్సవం అక్టోబరు 2న ఘనంగాజరిగింది. ఓ చెంపన తుఫాను హెచ్చరికలు ఎంతగా వున్నా ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు బి.రామక్రిష్ణయ్య, డా. ఇ.యస్. ప్రభాకర రావు, యం. పనసన్న, కె.హెచ్.కె. ప్రసాద్, శారద, ,యస్.వి. మెహెర్ ప్రసాద్ రాజు, డా. బి. కేశవరావ్, డా. విజయసారధి, యు. బాపిరాజు, పూడి హేమలత, తదితరులు పాల్గొన్నారని స్థానిక సెంటర్ కార్యదర్శి శ్రీ ఆర్. సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు.

# వివాహం

హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ కె. అప్పారావు, గౌరీ కుమారీల కుమారుడు డా. షిరీన్ మెహెర్ వివాహం కుమారి దీపికతో అక్టోబరు 25, ఆదివారం సాయంత్రం 7.59 ని.లకు సంతోష్‌నగర్‌కు దగ్గరల్లోని భారత్ గార్డెన్స్‌లో జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# మెహెర్‌బాబా - ప్రకృతినివాళి

**- శ్రీమతి ఎమ్.ఎస్.మణీశంకరరెడ్డి, మచిలీపట్నం**

త్రేతాయుగమున శ్రీరాముడవై
ద్వాపరమందున శ్రీ కృష్ణుడవై
ఈ యుగమందున అవతారుడవై
వెలసి విరాజిల్లుతున్న శ్రీ మెహెర్‌ప్రభూ
నీకివే మా ప్రణతులు
కుసుమ కోమలమైన నీ చేతివ్రేళ్ళు
కదలికల అద్భుత విన్యాసాన్ని
గాంచిన ప్రకృతి ఎంతో పారవశ్యంతో
ఝుం అనే నాదంతో అద్భుతమైన
అనిర్వచనీయమైన తన లయ విన్యాసాన్ని
లలిత లాశ్యంతో ప్రతిధ్వనింపజేసి
వీనుల విందుగా అమరగానం చేయగా
ఆ గానానికి అనుగుణంగా స్పందించిని
వృక్ష సముదాయం కడు ఆహ్లాదకరంగా
రసరమ్య రాగాల భరితంగా
తమకొమ్మల రెమ్మలతో, నాట్యవిలాసం సలుపుచూ
ఎంతో వినమ్రంతో నీకు, స్వాగతం పలుకుచున్నవి దేవదేవా.
చల్లచల్లగా మెల్ల మెల్లగా
మందగమనంతో సాగుచూ
నీ పవిత్ర సన్నిధిని చేరి
అపురాపమైన ఆనందకరమైన
నీ పరిష్వంగ భాగ్యాన్ని చవి చూచిన
మలయ మారుతం
ఈ జన్మకిదీ చాలు అని
తృప్తిపడే విధంగా సంతసించినది ఓ దేవదేవా.
సుందర సుకుమార సుగంధ భరితమైన
గులాబిని బోలు నీ ముఖారవింద
లాలిత్యాన్ని తిలకించిన సుమబాలలు
అసమానమైన ప్రేమతో ఆప్యాయంతో





నీ పద ద్వయమును తనివితరా గాంచి
స్పృశించి ముద్దాడి పరవశించి
ఉద్వేగభరితంగా నీ పదములపై వ్రాలి
సొమ్మసిల్లి ఆర్తితో నీ కంకితమైనవి ఓ ప్రభూ
వినీల ఆకాశంతో నక్షత్ర సముదాయాల
మధ్యనున్న నిండుపున్నమి చందురుడు
చల్లని మలయానిలముతోను చక్కని వృక్షసముదాయంతోనూ
అపూర్వమైన పరమళముచిందే
సుమబాలలతోనూ జత గూడి
తన వెండి వెన్నెల కిరణాలతో, ఎంతో శోభాయుతంగా
నీకు అభిషేకం చేయుచుండగా
వీక్షించిన పకృతి ఎంతో ఎంతో పారవశ్యంతో
నీకు నివాళలు అర్పించుచున్నది ఓ మెహెర్‌ప్రభు

# మెహెర్‌బాబా శతకము

***- సామలరాజమల్లయ్య (సిరిసిల్ల)***

సీ॥ నిర్మలాత్ముండవై నిష్ఫలాపేక్షతో
విధి నిర్వహణ జేతు విశ్వరూప!
నిస్వార్థ పరుడవై నిష్కపటమ్ముతో
పరసేవలొనరింతు పరమపురుష!
నీతి నిజాయితీ నిండిన ఎదదతో
జీవింప దలతునో జీవరక్ష!
ఆత్మీయ దృష్టితో అవని జీవులనెల్ల
ప్రేమింప దలతునో ప్రేమ రూప!
నీదు దయలున్న కానిది యేది కాదు
కొండపైకెక్కిపారడె? కుంటివాడు
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**మ**రల బైదుల్ అవి తెచ్చిపెట్టగా చాచా భజించి, చివరకు మంచుగడ్డవేసి త్రాగే నీటిని తీసుకుని రమ్మనెను. ఈ చల్లని నీటినికూడా త్రాగింపజేసెను. అప్పుడు బైదుల్ ఉత్తేజితుడై ధైర్యమును కూడదీసుకొని చాచా యొక్క మూర్ఖత్వమును జయించవలెననే ఉద్ధేశ్యముతో చాచా కరమును గ్రహించి తనతో రావలెనని చెప్పెను. అప్పుడు క్రిందనున్న ఒక మాసిన దుప్పటి తీసుకొని లేచి చాచా బైదుల్ ననుసరించి వీధిలోకి వెళ్ళగా బైదుల్‌కే ఎంతో విస్మయము కలిగెను. వెంటనే స్టేషన్‌కి వెళ్ళిరి.

భారతదేశంలో తిరునాళ్ళు చూచినవారికి గాని అక్కడ సరదాగా తీరికగా తిరుగాడే అందమైన జనసందోహము లెట్లుండునో ఊహింప నలవిగాదు. వేరే ప్రత్యేకమైన పని పెట్టుకోకుండా ఆ గుంపులో కలిసి వెళ్ళేవారికి నిష్కపటమైన ఆ జనమును చూచుట మనోహరముగా నుండును. ఎలాగయినా చాచాను బాబా వద్దకు తీసుకెళ్ళవలెననే నిర్ణయం వచ్చిన బైదుల్‌కి ఈ జనసమూహము అతని దారి కడ్డముగా తోచెను. ఆజ్మీరుకి వచ్చే జనమునకు అక్కడనుంచి వెళ్ళేవారికి రైలు స్టేషన్ ముఖద్వారం గనుక బైదుల్ వచ్చేసరికి స్టేషన్ పరిసర ప్రాంతములు జనంతో కిటకిటలాడుచుండగా జూచి అసలు స్టేషన్ లోపలికి వెళ్ళుటయే కష్టముగా నున్నప్పుడు చాచాను బొంబాయి వెళ్ళే ఏ రైల్లోను ఎక్కించుట దుస్తరమని భావించి ఒక టాక్సీ కుదుర్చుకుని నైరుతి దిక్కుగా 30 మైళ్ళ దూరంలో ఉన్న బీవార్ అను ఊరికి వెళ్ళెను.

బీవార్‌లో చాచాను ఒక రైలు ఎక్కించి మధ్యలో అనేక స్థలములలో రైలు మారుచూ చాచా రూపంలో తనతోవున్న అమూల్యమైన ధనమును బాబాకు దగ్గర దగ్గరగా తీసికొని వెళ్ళుచుండెను. చాచాను ఇంకొక రైలులోనికి మార్చవలసిన కూడలి స్థలములయందు అస్వస్థ ప్రయాణీకుల నిమిత్తము ప్రత్యేకముగా ఉండే కుర్చీని తెప్పించి, అందులో చాచాను కూర్చోపెట్టి మోయించి రెండవ రైలులో ఎక్కించుచుండెను. జూన్ 3వ తేదీనాటికి ఈ యిద్దరూ సతారా చేరుకొనిరి, ఆ రోజునుంచి చాచాతో బాబా యొక్క సాంగత్యము ప్రారంభమయినది.

పొడుగైన ఒక చిన్నగది ఉన్నది. దాని గోడలకు వెల్లవేయబడినది. నేలమీద బూడిద రంగుగా చల్లని నాపరాళ్ళు పరువబడి యున్నవి. ఆ గదికి రెండు కిటికీలు, ఒక దర్వాజా ఉన్నవి. ఎదురుగా తలుపులు తీయగానే వెనుకవైపున కొంత ఖాళీస్థలము తరువాత కొంచెం క్రిందుగా ఉన్న వంటగదులు ఉన్నవి. గదికి ముందరవైపు చిన్న



మెహెర్‌బాబా అక్టోబరు 2009

ఆవరణ ప్రత్యేకంగా బయట ఆశ్రమంలో తిరుగాడే మనుష్యులు కనబడకుండగా తడకలతో ఏర్పాటు చేయబడినది.

అలంకార రహితమైన ఆ గదిలో ఒకమూల ఒక చాపమీద చాచా కూర్చుని యుండెను. చాచా సతారాలో ఉన్న అయిదువారములలోను ఆ గదినుంచి బయటకు కదలలేదు. రోజంతా అతని కలవాటయిన ఆ మూల కూర్చొనియుండి, ఎప్పుడైన తనంతట తానే లేచి నాలుగు గజాలు నడిచి వెళ్లి ఎదుటి కోణంలో కూర్చొనేవాడు.

ప్రతి రోజూ చాచాకు టీ, ఆహారము యిచ్చుచూ అతనితో ఏకాంతముగా కూర్చొనుచూ బాబా చాలాసేపు చాచాతో గడుపుచుండెను. ఈ రోజులలో ఆలీషాతో ఒకటి రెండుగంటలుండి ముఖ్యంగా చాచాతో ఉండి వచ్చిన తరువాత పాలిపోయి, అలసిపోయిన ముఖముతోను, తరచుగా చెమటతో తడిసిన బట్టలతోను బాబా బయటకు వచ్చుచుండిరి, ఈ గొప్ప మస్తులతో నెరపెడి మౌనసమాగమమునందు బాబాయొక్క అనంతమైన శక్తి కిరణములను తన శరీరముద్వారా వారికి ప్రసరింపజేయుటచేతను, వారి దేహమునకు ఇంతటి ఆలసట కలిగియుండవచ్చును.

ఒకనాడు చాచా ఈ ప్రాపంచిక జీవితమును ఎంతవరకు పట్టించుకొనునో తెలిపే ఒకానొక వినోదకరమైన సంఘటన జరిగినది. ఉదయమున బాబా అతనికి టీ ఇచ్చుచుండెను. ఆకస్మికముగా చాచా ఇంకా టీ తెమ్మని కేకవేసి అది బాబాకిచ్చి త్రాగమని చెప్పెను. ఈ విధముగా బాబా పన్నెండు కప్పుల టీ త్రాగి ఇంక త్రాగుటకు కష్టమనిపించగా బాబా చాచా టీ తెమ్మని చెప్పినప్పుడెల్లా కప్పుసాసరు బయటకు తీసికొనివెళ్ళి కొన్ని క్షణాల అనంతరము కప్పునిండా టీ ఉన్నట్లుగా జాగ్రత్తగా చాచాకిచ్చును. చాచా అది తీసుకొని ఆ కప్పును నెమ్మదిగా వంచి సాసరులో టీ (భారతదేశంలో టీ త్రాగుటకు ఇది సామాన్యమైన పద్ధతి.) పోసినట్లు నటించి అది బాబాకిచ్చి త్రాగమనును. అప్పుడు బాబా తన పెదవుల దగ్గర సాసరును ఉంచి టీ త్రాగునట్లు నటించును. ఈ బూటకపు నాటకం ఈ విధంగా యాభై పర్యాయములు జరిగెను. అయినను చాచా తన విధానమును మానలేదు.

సతారాలో చాచా స్నానము చేయుటకు నిరాకరించుచుండెను. అంతేగాక తాను ధరించిన మురికితో కూడుకొని చిరిగిపోయిన దుస్తులను విప్పనిచ్చుటకు కొన్ని వారములు పట్టెను. ఈ గొప్ప మస్తు ఆరోగ్య సూత్రములను దిక్కరించి (అజ్మీరులో ఖ్వాజా సాహెబ్ దర్గా దగ్గర) ఇరువది సంవత్సరముల దీర్ఘకాలము కదలకుండా ఏవగింపు గలిగింప జేయునది, అసహ్యకరమగునది అయిన ఒక దుర్గంధపూరితమగు గదిలో కూర్చుని యుండినప్పటికి చక్కని ఆరోగ్యముతో బలమైన దేహము గలిగియుండుట నిజముగా గమనింపదగిన విశేషము. ***(సశేషం)***

# వరదలు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కర్నూలు, మహబూబునగరు, కృష్ణా, గుంటూరు, తదితర జిల్లాల ప్రజలను అతలాకుతలం చేశాయి. ఈ ఆకస్మిక వరదల్లో చాలామంది పేద ప్రజానీకం తమ సర్వస్వం కోల్పోయారు. నిలువునీడ కోల్పోయారు. ఈ విషయంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయం అందించాయి.

హైదరాబాద్ బాబా సెంటర్ వారు కూడా ఈ అన్నార్తులను ఆదుకోవడానికి సంసిద్ధమయ్యారు. బాబా ప్రేమికులుగా మనం చేయగల సాయం చిన్నదే కావచ్చు. కానీ మన సహాయం అందుకున్న కొద్దిమంది బాధితుల జీవితాలలో గణనీయమైన వెలుగురేఖలు ప్రసరించగలవన్న నమ్మకం మా గత అనుభవాలు తెలియజేస్తున్నాయని హైదరాబాద్ బాబా కేంద్రం కార్యదర్శి శ్రీ రాజేంద్రమెహెర్ అన్నారు. అవతారుని ప్రసాదంగా ఆయన ప్రేమికులనుండి అందుకున్న ఎంత చిన్న సహాయానికైనా అంతటి శక్తివుంది. వరద ఉధృతి తగ్గిన మర్నాడునే స్థానిక బాబా సెంటర్ తరపున తగినన్ని బిస్కెట్, మంచినీటి ప్యాకట్లు కర్నూలు బాబా సెంటర్ ప్రేమికులద్వారా ఆలంపూర్ ప్రాంతంలో పంపిణీ ఏరాట్లుచేశామని ఆయన అన్నారు. అనంతరం, ఆపన్నులను ఆదుకునేరీతిలో స్థానిక బాబా ప్రేమికులు ఇచ్చిన దుస్తులు, వస్తువులు, నగదు, ఇలా బాధితులకు వుపయోగపడేది ఏ చిన్నవస్తువు ఇచ్చినా వాటిని అందిపుచ్చుకుని అక్టోబరు 13న కర్నూలు జిల్లాలో బాధితులకు అందజేశారు. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్లను ఈ విషయమై సంప్రదించగా, బాధితులకు రాష్ట్ర ప్రజానీకం ఓ వెల్లువలా విరాళాలను అందజేసారని, వారికి అందినవాటిన భద్రపరచుకునే జాగానే వారికి లేదని తెలిపారు. సేవాభావంతో పలు సంస్థలు ఈ దఫా వరద బాధితుల్ని విశేషంగా ఆదుకోవడం ఓ విశేషం.

ఐతే, ఈ విపత్తులో పలువురి ప్రాణాలు జలమయమయ్యాయి. అలా చనిపోయనవారి ఆత్మలకు శాంతి కలగాలని, స్థానిక ప్రజలు తమ బాధామయ వాతవరణం నుండి త్వరలో కోలుకోవాలని అవతార్ మెహెర్‌బాబాను మనం మనసారా ప్రతి ఒక్క బాధితుని కోసం వేడుకుందాం. ప్రత్యేకంగా ప్రార్ధనలు చేద్దాం.. ...

## పత్రిక సకాలంలో

**మెహెర్‌బాబా మాసపత్రిక మీకు సకాలంలో రాకుంటే దయచేసి శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640, హైదరాబాద్‌లను సంప్రదించగలరు.**





# జీవిత సభ్యత్వం

## 2009 ఆగస్టు - సెప్టెంబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | సెప్టెంబర్ 09 | పి. వీరాస్వామి, యాదవోలు, ప.గో.జి. | రు. 1000.00 |
| 2. | సెప్టెంబర్ 09 | గిండెం శంకరయ్య, నిజామాబాద్ | రు. 200.00 |
| 3. | సెప్టెంబర్ 09 | కె.ఎన్. శ్రీరామ్, హిందూపూర్, | రు. 1000.00 |
| 4. | సెప్టెంబర్ 09 | బి. కృష్ణ నాయక్, కురుమామిడి, | రు. 500.00 |
| 5. | అక్టోబర్ 09 | డి. వేణుగోపాల్, హైదరాబాద్ | రు. 1000.00 |
| 6. | అక్టోబర్ 09 | టి. మెహెర్ భావన, హైదరాబాద్ | రు. 500.00 |
| 7. | అక్టోబర్ 09 | బి. శ్రీలక్ష్మి, పీఠాపూరం, తు.గో.జి. | రు. 500.00 |
| 8. | అక్టోబర్ 09 | వడ్డే పశుపతినాథ్, శ్రీకాకుళం | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 5,200.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు. 4) జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది. 4) వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**